



TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక



## విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...

8333818121

ఎడిటర్
పెనగొండ సతీష్

తొలి ఆకాంక్ష
akankshanews.com



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :133 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ శనివారం- 03 - జనవరి - 2026


## తిరుమలలో పోటెత్తిన భక్తులు - సామాన్యులకు వైకుంఠ ద్వార దర్శనం



ప్రశాంతంగా శ్రీ వేంకటేశ్వరస్వామి వైకుంఠ ద్వార దర్శనం

వేకువజామున తిరుప్పావై సేవ అనంతరం సర్వదర్శనాలు ప్రారంభం

- పెద్దసంఖ్యలో తరలివస్తున్న భక్తులు

తిరుపతి : తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వైకుంఠ ద్వార దర్శనం ప్రశాంతంగా సాగుతోంది. మొదటి 3 రోజులు ఎస్ఎస్‌డీ టోకెన్లు కలిగిన మిగతా..2లో

## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ



ఏపీ, తెలంగాణ మధ్య నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కమిటీ

సీడబ్ల్యూసీ ఛైర్మన్ నేత ృత్వంలో పనిచేయనున్న నిపుణుల బ ృందం

గతేడాది జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర?యం

క ృష్ణా? జల వివాదాల ట్రైబ్యునల్-2 గడువును పొడిగించిన కేంద్రం

పెండింగ్ ప్రాజెక్టులు, నీటి పంపిణీపై కమిటీ సమగ్ర అధ్యయనం

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య దశాబ్దకాలంగా కొనసాగుతున్న క ృష్ణా?, గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఓ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా..2లో

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఈ నిర్ణయం



- అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించినట్లు వెల్లడి
- బీఏసీలో తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధంగా సభను నిర్వహిస్తున్నారని విమర్శ
- ముఖ్యమంత్రిని విమర్శించవద్దని చెప్పడమేమిటని స్పీకర్‌పై ఆగ్రహం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించుకున్నట్లు

## హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

- మూసీ పునరుజ్జీవనానికి ప్రత్యేక కార్యాచరణ.. మార్చి 31 డెడ్‌లైన్
- ప్రాజెక్టుకు ఏడీబీ రూ.4 వేల కోట్ల రుణం.. గోదావరి జలాల తరలింపు
- మూసీకి మహర్దశ.. రూపురేఖలు మార్చే బృహత్ ప్రణాళిక ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి
- గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తైన గాంధీ విగ్రహం ఏర్పాటుకు ప్రణాళిక



మిగతాది 2లో

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగర అభివ ృద్ధిలో అత్యంత కీలకమైన మూసీ నది పునరుజ్జీవనంపై తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ద ృష్టి సారించింది. మార్చి 31వ తేదీలోగా ప్రాజెక్టు అంచనాలు పూర్తి చేసి, టెండర్లు పిలవడం ద్వారా అభివ ృద్ధి పనులను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించారు.

## కేసీఆర్‌కు దగ్గరగా ఉన్న నేతలను దూరం చేసేలా కవిత మాట్లాడుతున్నారు

- కవిత ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఉన్నారా లేదా అనే విషయం వెల్లడించాలన్న మంత్రి
- కేసీఆర్‌ను విమర్శిస్తే స్పందించిన కవిత, హరీశ్ రావుపై విమర్శలకు స్పందించలేదని వ్యాఖ్య
- కేసీఆర్ వదిలిన రాజకీయ బాణంగా కవిత ఉన్నారన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్: కవిత ప్రస్తుతం కేసీఆర్‌కు సన్నిహితంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులందరినీ దూరం చేసే ధోరణిలో మాట్లాడుతున్నారని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కేసీఆర్ రోజూ అసెంబ్లీకి వస్తే బీఆర్ఎస్ పుంజుకుంటుందన్న కవిత వ్యాఖ్యలు ఆమె రాజకీయ భవిష్యత్తను ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కవిత ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారో లేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత చేసిన వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు కవిత వెంటనే స్పందించారని, కానీ హరీశ్ రావుపై చేసిన విమర్శలపై ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని కోమటిరెడ్డి

## చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం



- ఉపాధి హామీపై కేంద్రం కుట్ర పన్నుతోందని షర్మిల ఆరోపణ
- సీఎం చంద్రబాబు ఏమీ మాట్లాడడం లేదంటూ తీవ్ర విమర్శలు
- 'జీ రామ్ జీ' చట్టంతో రాష్ట్రంపై రూ.4,500 కోట్ల భారం పడుతుందని వెల్లడి
- మోదీ చేతిలో చంద్రబాబు తోలుబొమ్మలా మారారంటూ ఘాటు వ్యాఖ్యలు
- కొత్త చట్టాన్ని రద్దు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కూటమికి డిమాండ్

## కొండగట్టు క్షేత్రానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్

- ★తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి రేపు (శనివారం) ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు.
- ★సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) నిధులు మంజూరు చేసింది.
- ★టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు.




మిగతాది 2లో

అమరావతి, జనవరి2 : (శనివారం) తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. రేపు పవన్ కళ్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని.

## గుడివాడలో దారుణం.. టీడీపీ నేతపై అటాక్..

- గుడివాడలోని గుడ్‌మేన్ పేటలో టీడీపీ నేతపై హత్యాయత్నం జరిగింది.
- దీంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
- గుడ్‌మేన్ పేట సెంటర్‌లో టిడిపి నేత ఇమ్మాన్యుయెల్‌పై కత్తులు, రాళ్లతో మూకుమ్మడి దాడి చేశారు..



కృష్ణా జనవరి 2: గుడివాడలోని గుడ్‌మేన్ పేటలో టీడీపీ నేతపై హత్యాయత్నం జరిగింది. దీంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గుడ్‌మేన్ పేట సెంటర్‌లో టిడిపి నేత ఇమ్మాన్యుయెల్‌పై కత్తులు, రాళ్లతో మూకుమ్మడి దాడి చేశారు వైసీపీ వర్గీయులు. ఇమ్మాన్యు యెల్‌ను చంపేందుకు ప్రయత్నిస్తుండగా.. మిగతా..2లో

## వల్లభనేని వంశీకి హైకోర్టులో తాత్కాలిక ఊరట



- అరెస్ట్ చేయవద్దంటూ న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు
- వంశీతో పాటు మరో 8 మందిపై కేసు నమోదు
- ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న వంశీ

## దేశంలో వైట్ కాలర్ ఉగ్రవాదం పెరుగుతోంది'

### దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విద్యావంతులు

ఢిల్లీ : దేశంలో 'వైట్ కాలర్' ఉగ్రవాదం పెరుగుతున్న ధోరణి ఆందోళన కలిగిస్తోందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అత్యంత విద్యావంతులైన కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో భూపాల్ నోబుల్స్ విశ్వవిద్యాలయం 104వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. గతేడాది నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడును ప్రస్తావిస్తూ వైట్ కాలర్ ఉగ్రవాదంపై ఆవేదన వ్యక్తం చేశారు. జ్ఞానంతో పాటు విలువలు, నైతికత ఎంత అవసరమో ఆ ఘటన తెలియజేస్తుందని చెప్పారు. రోగులకు ప్రిస్క్రిప్షన్‌పై " అని రాసే వైద్యుల చేతుల్లో " ఉండటం దురద ృష్టకరమని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. మరోవైపు దేశంలోని డిఫెన్స్ స్టార్టప్‌లు అదుతేమైన పనితీరు కనబరుస్తున్నాయని ఈ సందరరేగా రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. రాబోయే 15 నుంచి




20 ఏళ్లలో ఆయుధాల తయారీలో భారత్ పూర్తి స్వయం సమ ృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు."వైట్-కాలర్ ఉగ్రవాదం అనే ఆందోళనకరమైన ధోరణి ఈ రోజు దేశంలో పెరుగుతోంది. అత్యంత విద్యావంతులైన వారిలో కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారు. మీరు చూశారు. ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరిగింది. అది చేసింది ఎవరు ఓ వైద్యుడు. రోగులకు ప్రిస్క్రిప్షన్ పైన ఆర్ఎక్స్ రాసిన తర్వాత వైద్యులు మందులు రాస్తారు.

## ఇండౌర్‌లో నీరు కాదు విషాన్ని పంపిణీ చేస్తోంది'

### బీజేపీపై రాహుల్ గాంధీ ఫైర్

- ❖మధ్యప్రదేశ్‌లో కలుషిత నీరు తాగి పలువురు మృతి
- ❖ఈ క్రమంలో ఎక్స్ వేదికగా బీజేపీ సర్కార్ పై మండిపడ్డ రాహుల్ గాంధీ
- ❖పేదలు ఎప్పుడు మరణించినా మోదీ మాత్రం మౌనంగానే ఉంటారని విమర్శలు



ఢిల్లీ : మధ్యప్రదేశ్‌లోని ఇండౌర్‌లో కలుషిత నీరు తాగి పలువురు మ ృతి చెందడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. అక్కడి పరిపాలన కుంభకరు?డిలా నిద్రపోతోందని మండిపడ్డారు. ఇండౌర్ ప్రజలకు నీరు కాకుండా, విషాన్ని పంపిణీ చేస్తోందని

ఆకాంక్ష
శనివారం- 03 - జనవరి - 2026

మొదటి పేజి తరువాయి

## గుడివాడలో దారుణం.. టీడీపీ నేతపై అటాక్..

స్థానికులు అడ్డుకున్నారు. దీంతో వారిపైనా వైసీపీ వర్గీయులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇమ్మాన్యుయెల్‌తో సహా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు పెద్ద ఎత్తున ఘటనా స్థలికి రావడంతో వైసీపీ వర్గీయులు పారిపోయారు. గాయపడిన వారిని హుటాహుటిన గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. గత రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో వైసీపీ నేత రాజేష్‌తో స్వల్ప ఘర్షణ జరిగింది. దీనికి కొనసాగింపుగా ఈ దాడి జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన గుడివాడ టూ టౌన్ పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న కూటమి పార్టీల నాయకులు బాధితులను పరామర్శించారు. మరోవైపు హాస్పిటల్ ప్రాంగణానికి గుడ్‌మేన్ పేట వాసులు భారీగా చేరుకున్నారు.

### ప్రాణహానీ..

వైసీపీ నాయకుల నుండి తనకు ప్రాణహాని ఉందని టీడీపీ నేత ఇమ్మాన్యుయెల్ ఆవేదన వ్యక్తం చేశారు. 15 మంది వరకు తనపై దాడి చేశారన్నారు. వైసీపీ నేతలు రాజేష్, ఎలీషా ప్రోత్బలంతోనే ఈ దాడి జరిగిందని ఆరోపించారు. స్థానికులు స్పందించి అడ్డుకోకుంటే ఇమ్మాన్యుయెల్‌ను చంపేసేవారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

## కొండగట్టు క్షేత్రానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్

నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్ .. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. ఈ నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివ ృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బ ృందావనం రిసార్టులో జరగనున్నాయి.

## వల్లభనేని వంశీకి హైకోర్టులో తాత్కాలిక ఊరట

ఢిల్లీ : వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. బెజవాడ మాచవరం పోలీసులు నమోదు చేసిన హత్యాయత్నం కేసులో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందరరేగా వంశీని అరెస్టు చేయవద్దంటూ కోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వెకేషన్ బెంచ్‌కు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. కేసు వివరాల్లోకి వెళితే... నూతక్కి సునీల్ అనే వ్యక్తి ఈ నెల 17న మాచవరం పోలీస్ స్టేషన్‌లో వంశీపై ఫిర్యాదు చేశాడు. వల్లభనేని వంశీ అనుచరులు తనపై దాడికి పాల్పడ్డారని, తనను హత్య చేయడానికి ప్రయత్నించారని ఆరోపించాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు వంశీతో పాటు మరో ఎనిమిది మందిపై హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదైన విషయం బయటకు రావడంతో వంశీ ఒక్కసారిగా అందుబాటులో లేకుండా పోయారు. ఆయన అజ్ఞాతంలోకి వెళ్లినట్టు పోలీసు వర్గాలు తెలిపాయి. వంశీతో పాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న ఇతరులు కూడా కనిపించకపోవడంతో, వారిని పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేశారు. కొన్ని బృందాలు హైదరాబాద్ కేంద్రంగా గాలింపు చర్యలు చేపట్టినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో వంశీ హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. తనపై పెట్టిన కేసు రాజకీయ ప్రేరణతో కూడినదని, తప్పుడు ఆరోపణల ఆధారంగా కేసు నమోదు చేశారని వంశీ తన వాదనలో పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు, ప్రస్తుతం వంశీని అరెస్టు చేయవద్దంటూ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

## ఇండౌర్‌లో నీరు కాదు- విషాన్ని పంపిణీ చేస్తోంది’

బీజేపీ నేత ృత్వంలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మురికిగా, దుర్వాసన వస్తోన్న నీటిపై గతంలో ప్రజలు పదేపదే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

### బీజేపీపై రాహుల్ విమర్శలు

“ఇందౌర్?లో నీరు కాదు. కేవలం విషాన్ని పంపిణీ చేస్తోంది. అదే సమయంలో అక్కడి పరిపాలన కుంభకరు?డిలా నిద్రపోతోంది. దీంతో ఇంటింటా విషాదం అలుముకుంది. పేదలు నిస్సహాయంగా ఉండిపోయారు. దీనికి తోడు బీజేపీ నాయకుల అహంకారపూరిత ప్రకటనలు. బాధిత కుటుంబాలకు ఓదార్పు అవసరం. ప్రభుత్వం దానికి బదులుగా అహంకారాన్ని ప్రదర్శిస్తోంది. మురికిగా, దుర్వాసనతో కూడిన నీటిపై గతంలో ప్రజలు పదేపదే ఫిర్యాదు చేశారు. అయినా ఎందుకు పట్టించుకోలేదు? మురుగు నీరు తాగునీటిలో ఎలా కలిసింది? అలాంటి నీటి సరఫరాను సకాలంలో ఎందుకు నిలిపివేయలేదు? బాధ్యులైన అధికారులు, నాయకులపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారు?” అని రాహుల్ గాంధీ ఎక్స్?లో పోస్ట్ చేశారు. అలాగే ఇందౌర్?లో జరిగిన నీటి కాలుష్యం ఘటనకు మధ్యప్రదేశ్?లోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఇది పరిపాలన, జవాబుదారీతనంలో వైఫల్యం అని ఆరోపించారు. ఒక ప్రాంతంలో దగ్గు సిరప్?కు సంబంధించిన మరణాలు, మరోచోట ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎలుకల వల్ల పిల్లలు చనిపోవడం, ఇప్పుడు మురుగునీరు కలిసిన తాగునీటి వల్ల మరణాలు సంభవించాయని విమర్శించారు. మధ్యప్రదేశ్ దుష్పరిపాలనకు కేంద్రంగా మారిందని ఎద్దేవా చేశారు. పేదలు చనిపోయిన ప్రతిసారీ ప్రధాని నరేంద్ర మోదీ మౌనంగా ఉంటారని అన్నారు. “ఇవి ఉచితాల గురించి అడిగిన ప్రశ్నలు కావు. జవాబుదారీతనం కోసం చేస్తున్న డిమాండ్లు. స్వచ్ఛమైన నీరు ఎవరి దయ కాదు. పరిశుభ్రమైన నీరు పొందడం ప్రజల హక్కు. ఈ హక్కును కాలరాసిన బీజేపీ నేత ృత్వంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం, అధికారులు ఈ ఘటనకు పూర్తిగా బాధ్యత వహించాలి. మధ్యప్రదేశ్ ఇప్పుడు దుష్పరిపాలనకు కేంద్రంగా మారింది” అని బీజేపీ సర్కార్ పై రాహుల్ మండిపడ్డారు.

## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ

కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు. క ృష్ణా?, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) ఛైర్మన్లు, జాతీయ జల అభివ ృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) చీఫ్ ఇంజినీర్‌తో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల ఉన్నతాధికారులు ఇందులో సభ్యులుగా ఉంటారు. గతేడాది జులైలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన రిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర?యం తీసుకున్నారు. ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని చర్చించారు. ఇటీవల డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రతినిధులను నామినేట్ చేయడంతో కమిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. ఇరు రాష్ట్రాల మధ్య నీటిని సమానంగా పంచడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలు వంటి కీలక అంశాలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను సూచిస్తుంది. ఇదే సమయంలో, క ృష్ణా? జల వివాదాల ట్రైబ్యునల్-2 (కేడబ్ల్యూడీటీ-2) గడువును కూడా కేంద్రం 2026 జులై వరకు పొడిగించింది.

## కేసీఆర్‌కు దగ్గరగా ఉన్న నేతలను దూరం చేసేలా కవిత మాట్లాడుతున్నారు

నిలదీశారు. ఇది చూస్తుంటే కవిత కేసీఆర్ వదిలిన రాజకీయ బాణంగా ఉన్నారని ఆరోపించారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ హయాంలో జరిగిన అన్యాయాన్ని కవిత ప్రశ్నించి ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసిందని కవిత స్వయంగా అంగీకరించడం హర్షణీయమని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని కవిత స్వయంగా ఆరోపిస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఈ నిర్ణయం

బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు వెల్లడించారు. అదే సమయంలో స్పీకర్ తీరును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. శాసనసభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం గన్ పార్కు వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హరీశ్ రావు నిరసన తెలిపారు. ఈ సందరరేగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఏసీ సమావేశంలో తీసుకున్న నిర?యాలకు విరుద్ధంగా సభను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. సభను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతుల మయం చేశారని ఆయన దుయ్యబట్టారు. ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా తమకు అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరితే, ముఖ్యమంత్రిని విమర్శించవద్దని ఆయన చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ప్రధానమంత్రిని రాహుల్ గాంధీ విమర్శించడం లేదా? మరి ముఖ్యమంత్రిని విమర్శించవద్దని చెప్పడం ఏం ప్రజాస్వామ్యమని నిలదీశారు. అసెంబ్లీని గాంధీ భవన్, సీఎల్పీ సమావేశంలా రేవంత్ రెడ్డి మారుస్తున్నారని ఎద్దేవా చేశారు. తాము ప్రశ్నిస్తే అడ్డగోలుగా చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఎదుటి వారి మీద బాడీ షేమింగ్ చేస్తున్నారని, వీధి రౌడీలా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌పై పదేపదే చావు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి అని అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులకు మైకు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. అలాంటప్పుడు అక్కడ కూర్చున్నా ఎలాంటి లాభం లేదని వాకౌట్ చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి మీద మాట్లాడితే మైక్ కట్ చేస్తానని స్పీకర్ ఆన్ రికార్డు చెప్పారని పేర్కొన్నారు.

## తిరుమలలో పోటెత్తిన భక్తులు - సామాన్యులకు వైకుంఠ ద్వార దర్శనం

మొదటి పేజి తరువాయి



వారికి ప్రాధాన్యతనిచ్చిన టీటీడీ ఈ రోజు నుంచి నేరుగా వచ్చిన భక్తులను అనుమతిస్తోంది. వేకువజామున తిరుప్పావై సేవ అనంతరం సర్వదర్శనాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. ఆక్టోపస్ భవనం పాయింట్ నుంచి నారాయణగిరి ఉద్యానవనంలోని క్యూలైన్ల ద్వారా భక్తులను వైకుంఠం క్యూకాంప్లెక్స్-2 లోని కంపార్ట్‌మెంట్లకు తరలివస్తున్నారు. ఎలాంటి టోకెన్లు లేకుండా వైకుంఠద్వార దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకొనేందుకు విస్త ృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ సీవీఎస్ఓ మురళీక ృష్? తెలిపారు. పాచికాల్వ గంగమ్మ ఆలయం నుంచి నారాయణగిరి ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన షెడ్ల వరకు దాదాపు రెండున్నర కిలోమీటర్ల మేర ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశామని అన్నారు. తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో ఉంటూ వైకుంఠ ద్వార సర్వదర్శనానికి వెళ్లాలనుకొనే భక్తులను క్యూలైన్ ప్రారంభ ప్రాంతానికి ఉచిత బస్సుల ద్వారా తరలిస్తున్నట్లు తెలిపారు. అన్నప్రసాదాలు, పాలు, నీళ్లు వంటి పానీయాలను నిరంతరం భక్తులకు అందిస్తూ దర్శనానికి అవకాశం కల్పిస్తామని సీవీఎస్ఓ వెల్లడించారు. రూ.20 లక్షల విరాళం: టీటీడీ ఆధ్వర్యంలోని ట్రస్టులకు నిన్న (శుక్రవారం) రూ.20 లక్షల విరాళం అందింది. హైదరాబాద్‌కు చెందిన రైడాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంగల హర్షవర్ధన్.. శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ రూ.10 లక్షలు విరాళంగా అందించారు. గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ డైరెక్టర్ నేలబొట్ల శుభ సౌజన్య శ్రీ బాలాజీ ఆరోగ్యం వరప్రసాదిని స్కీంనకు రూ.10 లక్షలు అందజేశారు. ఈ మేరకు రూ. 20 లక్షల డీడీలను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు ఆ సంస్థల ప్రతినిధుల తరుపున తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ అందజేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిపై అచంచలమైన భక్తితో టీటీడీ ట్రస్టులకు భక్తులు విరాళాలు అందించడం పట్ల బీఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. తిరుమాడ వీధుల్లో స్వర? రథోత్సవం: అదేవిధంగా ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా దర్శించుకున్నారు. 10 రోజుల పాటు కొనసాగే ఈ దర్శన భాగ్యం మంగళవారం గోవిందనామ స్మరణల మధ్య ప్రారంభమైంది. సోమవారం అర్ధరాత్రి దాటాక 12.05 గంటలకు టీటీడీ అధికారులు, అర్చకులు శ్రీవారి ఆలయం తెరచి, మూలమూర్తికి ధనుర్మాస కైంకర్యాలు పూర్తిచేశారు. అనంతరం వీవీఐపీలు, వీఐపీలకు వైకుంఠ ద్వారం మీదుగా దర్శనాలు ప్రారంభించారు. ఉదయం 7.20 గంటలకు ఈ-డిప్‌లో టోకెన్లు పొందిన భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ పర్వదినం సందరరేగా తిరుమాడ వీధుల్లో స్వర? రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివార్లకు రథరంగ డోలోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు, భక్తులు రథాన్ని లాగారు.

## దేశంలో వైట్ కాలర్ ఉగ్రవాదం పెరుగుతోంది’

మొదటి పేజి తరువాయి



ఐతే కొందరి వైద్యుల చేతుల్లో ఆర్‌డీఎక్స్ ఉంది. జ్ఞానంతో పాటు సంస్కారం కూడా ఉండాలి.”

– రాజ్?నాథ్ సింగ్?, రక్షణమంత్రి

నీతి, నైతికత ముఖ్యం

‘విద్య ఉద్దేశం కేవలం వ ృత్తిపరమైన విజయం మాత్రమే కాదు, నైతికత, నీతి, మానవ వ్యక్తిత్వ వికాసం కూడా. నవంబర్? 10న ఎర్రకోట వెలుపల బాంబు పేలుడు జరిగింది. ఈ ఘటనలో 15 మంది మరణించారు. ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారులను డాక్టర్ ఉమర్ ఉన్? నబీ నడిపాడు. ఈ కేసు దర్యాప్తులోనే వైట్?-కాలర్ ఉగ్రవాద ముఠా గురించి తెలిసింది. దీని ఫలితంగా ముజమ్మిల్ గనాయ్?, అదీల్ రథర్?, షహీనా సయీద్? అనే ముగ్గురు వైద్యులతోపాటు, మరికొందరిని అరెస్టు చేశారు” అని రాజ్?నాథ్ తెలిపారు.

### రక్షణ రంగ స్టార్టప్‌లు

దేశంలో ప్రస్తుతం అనేక రక్షణ రంగ స్టార్టప్?లు అదుతేంగా పనిచేస్తున్నాయని రాజ్?నాథ్? సింగ్ పేర్కొన్నారు. రానున్న 15-20 ఏళ్లలో ఆయుధాల విషయంలో భారత్ పూర్తిగా స్వావలంబన సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తంచేశారు. క ృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్?, ఇతర సాంకేతికతలు ప్రజల జీవితాలను, పనితీరుని మారుస్తున్నాయని అన్నారు. వీటిని భారతదేశ అభివ ృద్ధిని మరింత ముందుకు నడిపించడానికి సానుకూలంగా ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్? ప్రపంచంలో నాల్గో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని, 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోందని రాజ్?నాథ్ సింగ్ అన్నారు. ఈ ప్రయాణంలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు ఆత్మగౌరవం, అహంకారం మధ్య ఉన్న తేడాను అర్థం చేసుకోవాలని, వాటి మధ్య ఉన్న సన్నని గీతను ఎప్పుడూ దాటవద్దని ప్రజలను కోరారు. ఆత్మగౌరవాన్ని ఎప్పుడూ అహంకారంగా మారనీయవద్దని ఆయన అన్నారు.

### మేవాఢ్? రాజా ఘనత

రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్‌లో భూపాల్ నోబుల్స్ విశ్వవిద్యాలయాన్ని 1923లో మేవాఢ్? రాజా మహారాణా భూపాల్? సింగ్? జీ స్థాపించారు. నేటికి ఆ యూనివర్సిటీకి 104 వసంతాలు. ఈ సందరరేగా రాజ్?నాథ్? సింగ్ ఆయనకు నివాళులు అర్పించారు. మహారాణా భూపాల్? సింగ్ ఒక గొప్ప పాలకుడు మాత్రమే కాదని, దూరద ృష్టి కలిగిన విద్యావేత్త, నిబద్ధత కలిగిన దేశభక్తుడని కొనియాడారు. ‘భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సంస్థానాల విలీనం జరిగింది. ఆ సమయంలో మహారాణా భూపాల్ సింగ్ తన సంస్థానాన్ని స్వఛరేదంగా భారత్?లో విలీనం చేశారు. ఆయన తన రాజ్యం గురించి, సంపద, ఐశ్వర్యం గురించి చింతించలేదు’ అని రాజ్?నాథ్ అన్నారు. వాస్తవానికి మహారాణా భూపాల్ సింగ్? 1930-48 వరకు మేవాఢ్? (ఉదయ్?పుర్?) సంస్థానాన్ని పాలించారు. 1948 నుంచి 1955లో మరణించే వరకు ఆయన రాజస్థాన్? మొదటి రాజప్రముఖ్‌గా పనిచేశారు.

## హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజి తరువాయి



శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశంపై జోక్యం చేసుకున్న సీఎం, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ప్రభుత్వ విస్తృత లక్ష్యాలను, ప్రణాళికలను సభ్యులకు వివరించారు. ఈ బ ృహత్ ప్రాజెక్టు కోసం ఆసియా అభివ ృద్ధి బ్యాంకు (ఏడీబీ) రూ.4 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించిందని, కేంద్రం నుంచి కూడా అవసరమైన అనుమతులు లభించాయని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా గోదావరి నుంచి 20 టీఎంసీల నీటిని తరలించి, అందులో 15 టీఎంసీలను నగర తాగునీటి అవసరాలకు, మిగిలిన 5 టీఎంసీలతో మూసీలో నిరంతరం శుద్ధమైన నీరు ప్రవహించేలా చూస్తామని స్పష్టం చేశారు. ప్రాజెక్టులో భాగంగా గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల పొడవున ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నట్లు సీఎం చెప్పారు. దీంతో పాటు, బాపూ ఘాట్ వద్ద మూసా-ఈసా నదుల సంగమ ప్రదేశంలో ‘%ఞ%’ ఆకారంలో ‘గాంధీ సరోవర్’ అభివ ృద్ధి చేస్తామన్నారు. ఇక్కడే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా వెల్లడించారు. మూసీ నది కాలుష్యం వల్ల పరివాహక ప్రాంతాల్లో పర్యావరణం, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల వ్యర్థాలు, చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ ప్రాజెక్టును చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఒకప్పుడు నిజాం హయాంలో మూసీ తీరంలో గొప్ప అభివ ృద్ధి జరిగిందని, 1908 వరదల తర్వాత ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు మూసీకి పూర్వవైభవం తీసుకువస్తామని అన్నారు. ప్రాజెక్టులో భాగంగా మంచిరేవుల వద్ద పురాతన శివాలయాన్ని అభివ ృద్ధి చేయడంతో పాటు, మూసీ తీరంలో గురుద్వారా, మసీదు, చర్చి వంటివి నిర్మించి మతసామరస్యాన్ని చాటుతామని చెప్పారు. ప్రస్తుతం కన్సల్టెన్సీల ద్వారా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేస్తున్నామని, అది పూర్తయిన వెంటనే శాసనసభలో సభ్యుల ముందు ఉంచి, వారి సలహాలు తీసుకుని ముందుకు వెళ్తామని సీఎం హామీ ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన నివాసాలు కల్పిస్తామని, హైదరాబాద్‌ను పర్యావరణ హిత నగరంగా, ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం

మొదటి పేజి తరువాయి



అమరావతి : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపైనా, కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై (%చీ=జు+ూ%) కేంద్రం కుట్రలు చేస్తుంటే, సీఎం చంద్రబాబు మౌనంగా ఉండటం దారుణమని ఆమె మండిపడ్డారు. బీజేపీ తెస్తున్న నల్ల చట్టాలకు రాష్ట్ర ప్రభుత్వం చప్పట్లు కొట్టడం అత్యంత సిగ్గుచేటని విమర్శించారు. షర్మిల మాట్లాడుతూ, “గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధికి ఉపాధి హామీ పథకం ఊతమిచ్చింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దేశంలోనే తొలి జాబ్ కార్డును మన రాష్ట్రంలోనే అందించాం. ఈ పథకం ద్వారా ఏటా 80 లక్షల మంది పేదలకు ఉపాధి హక్కుగా మారింది” అని వెల్లడించారు. దేశంలోనే ఈ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుంటున్న రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిసినా, కేంద్రం ‘జీ రామ్ జీ’ పేరుతో కొత్త చట్టం తీసుకొచ్చి దానికి గండి కొడుతోందని ఆరోపించారు. ఈ అక్రమ చట్టంతో రాష్ట్రంపై ఏటా రూ.4,500 కోట్ల భారం పడుతుందని, ఈ నిజాన్ని తెలిసి కూడా చంద్రబాబు ఏమీ మాట్లాడకుండా ఉండడం బాధాకరమన్నారు. “గోరుచుట్టుపై రోకలి పోటులా ఈ కొత్త చట్టం మారింది. ఇప్పటికే ప్రతినెలా జీతాలు ఇవ్వడానికే అప్పులు చేసే ప్రభుత్వం, ఈ పథకానికి అవసరమైన 40 శాతం నిధులను ఎక్కడి నుంచి తెస్తుంది?” అని షర్మిల ప్రశ్నించారు. నిరుద్యోగంలో నంబర్ వన్ గా ఉన్న రాష్ట్రంలో ఉపాధికి ఉరి పెడుతుంటే ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. “మీరు రాష్ట్రానికి ముఖ్యమంత్రా లేక మోదీ చేతిలో తోలుబొమ్మనా?” అని చంద్రబాబును ఉద్దేశించి ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఉపాధి హామీ పథకానికి ఊపిరి తీస్తున్న ‘జీ రామ్ జీ’ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కూటమి పార్టీలను ఆమె కోరారు. పాత నరేగా చట్టాన్ని పునరుద్ధరించేలా బేషరతుగా మద్దతు పలకాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, కూటమి పార్టీల నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఎండగడుతుందని షర్మిల హెచ్చరించారు.

## ప్రభుత్వ బడుల మూసివేతను అడ్డుకుందాం!



రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను జీరో ఎన్‌రోల్‌మెంట్ (వివిధ కారణాలు) వల్ల 1,441 పాఠశాలలు తాత్కాలికంగా మూసివేయబడినాయి. దేశవ్యాప్తంగా జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూళ్లు అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో మన తెలంగాణ టాప్‌లో ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రకటించింది. పార్లమెంట్ సాక్షిగా అపఖ్యాతి పాలైన తెలంగాణ, ఆ అవమానం నుంచి బయటపడేందుకు గాను ఆ స్కూళ్లనే మూసివేయాలని నిర?యం తీసుకోవడం విడ్డూరం. పాఠశాలల పనితీరు గ్రేడింగ్ సూచికలో జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలు ఎక్కువగా ఉంటే స్కోర్ తగ్గుతుందని, యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇనార్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ (యూడైస్) నివేదికలో చూపొద్దని కూడా విద్యాశాఖ నిర?యం తీసుకున్నది. 2024-25 విద్యా సంవత్సరం లెక్కల ప్రకారం రాష్ట్రంలో 2,245 జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలున్నాయి. వాటి ల్లో 1,441 చోట్ల పిల్లలు లేరు. టీచర్ల పోస్టులు లేవు. మరో 600 పాఠశాల ల్లో విద్యార్థులు లేరు కానీ, టీచర్ పోస్టులున్నాయి. అందుకే, ఈ 1,441 ప్రభుత్వ బడులను తాత్కాలికంగా మూసివేయనున్నారు. సర్కార్ బడుల ను మూసివేయడమే కాదు, వాటిలోని ఫర్నీచర్‌ను సమీప అంగన్‌వాడీ కేంద్రాలు ఉపయోగించుకునేలా విద్యాశాఖ ఆదేశాలివ్వడం గమనార్హం. రాష్ట్రంలో అప్పర్ ప్రైమరీ స్కూళ్లు కూడా మూసివేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏకంగా 3,144 స్కూళ్లు కనుమరుగు కాబోతున్నాయి. ఈ స్కూళ్లను సమీప బడుల్లో విలీనం చేసే అంశంపై ఏడాది కింద నిర్వహించిన విద్యా సంస్కరణ అంశంపై క్యాబినెట్‌లో చర్చించి ఆ బడుల విలీనంపై నివేదిక సమర్పించాలని ప్రభుత్వం అధికారులను అదేశించింది. అంటే, ఇటు 2 వేల జీరో ఎన్‌రోల్‌మెంట్ బడులు, అటు అప్పర్ ప్రైమరీ స్కూళ్లు మొత్తం కలిపి 5 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు కాలగరరేలో కలిసిపోనున్నాయన్న మాట. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య సైతం ఈసారి తగ్గింది. 2025-26 విద్యా సంవత్సరంలో పిల్లల సంఖ్య పెంచాలని విద్యాశాఖ చేసిన ప్రయత్నాలు ఫలించకపోగా, గతేడాది కంటే విద్యార్థుల సంఖ్య ఈయేడు తగ్గడం గమనార్హం. 2023-24లో విద్యార్థుల సంఖ్య 18.06 లక్షలు ఉండగా, 2024-25 నాటికి ఆ సంఖ్య 1.28 లక్షలు తగ్గి 16.78 లక్షలకు చేరుకున్నది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ఏ ప్రకారం.. ప్రభుత్వం తాను శాసనం ద్వారా నిర?యించిన రీతిలో 6 నుంచి 14 ఏండ్ల వయస్సు కలిగిన బాలబాలికలందరికీ ఉచితంగా, నిర్బంధంగా విద్యను అందించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. ఈ హక్కును ప్రజలు అడగవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వ పాఠశాలలు మూసివేస్తూ పోతే పేదవానికి విద్య దూరమయ్యే పరిస్థితి భవిష్యత్తులో నెలకొంటుంది. ఫీజు కట్టగలిగే స్తోమత ఉన్నవాడు తన పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించుకుంటాడు, మరి పేద పిల్లల పరిస్థితి ఏమిటి రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులను, బోధనా సామగ్రిని, మౌలిక వసతులను కల్పించలేకపోవడం, సరిపడా బడ్జెట్ కేటాయించకపోవడం వల్లనే ప్రభుత్వ బడులు మూసివేత దశకు చేరుకుంటున్నాయి. ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించే పర్యవేక్షణాధికారులు లేకపోవడం కూడా కొన్ని ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. ఫలితంగా తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు వెళ్తున్నారు. దిగువ మధ్యతరగతి ప్రజలు సైతం అప్పులు తెచ్చి మరీ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తున్నారు. ఈ ఆధునిక పోకడ కనుమరుగై, ప్రభుత్వ బడులకు మళ్లీ మహర్దశ రావాలంటే నాణ్యమైన విద్యను ప్రజలకు అందించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. గతంలో విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి పిల్లవానికి అందుబాటు దూరంలో ప్రభుత్వ బడులుండాలి. కానీ, వాటిని గ్రామాల్లో మారుమూలన నెలకొల్పారు. నేటి బడుల మూసివేతకు ఇది కూడా ప్రధాన కారణమే. ప్రభుత్వ బడుల్లో చేరికలు తగ్గిపోతున్నాయి. కానీ, వేలకు వేలు ధారపోసి చదువును కొనలేని పేద, బడుగు బలహీనవర్గాల పిల్లలకు ప్రభుత్వ బడులే ఆశా దీపాలవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో సర్కారీ బడుల్లో బోధనా నాణ్యత పెంపుపై ప్రభుత్వాలు ద ృష్టిసారించాలి. లేకపోతే, నిస్సహాయ కుటుంబాల చిన్నారులకు ఇంకా అన్యాయం చేసినట్టవుతుంది. ఏ దేశమైనా అన్నిరంగాల్లో అభివ ృద్ధి చెందాలంటే చదువే ఆలంబనవుతుంది. ఇదిలా ఉంటే విద్యలో నాణ్యత సన్నగిల్లుతున్నది. పిల్లలు విద్యను ఎంతవరకు నేర్చుకుంటున్నారనే విషయాన్ని తెలిపే నిరుటి వార్షిక నివేదిక ప్రకారం.. దేశీయంగా ఐదో తరగతి విద్యార్థుల్లో సగం మందే రెండో క్లాసు పాఠాలు చదువుతున్నారు. అంటే విద్యలో నాణ్యత పెంచవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఎంతమేర ఉన్నదో అర్థం చేసుకోవాలి.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 43,154 పాఠశాలల్లో, దాదాపు ప్రధాన భాగమైన 30 వేల పాఠశాలలు ప్రభుత్వ రంగంలోనే ఉన్నాయి. కనీసం వీటినైనా కాపాడుకోవాలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఇప్పటికైనా పాఠశాలల మూసివేత దిశగా అడుగులు వేయకుండా ‘ప్రభుత్వ బడుల్లో విద్య’ అనే అంశంపై గ్రామీణ ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. ప్రభుత్వ బడుల్లో తమ పిల్లలను చేర్పించేటట్టుగా తల్లిదండ్రులను కార్యోన్ముఖులను చేయాలి. ప్రభుత్వం, ప్రజల సమన్వయంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతాయని ఆశిద్దాం.

# సంపాదకీయం

## రవీంద్రుడు పురికొల్పిన కొత్త ప్రార్థన

ఎక్కడ మనస్సు నిరభయంగా ఉంటుందో/ ఎక్కడ మానవుడు సగర్వంగా తల ఎత్తుకుని తిరుగుతాడో/ ఎక్కడ జ్ఞానం స్వేఛ్ఛగా మనగలుగుతుందో/ ఎక్కడ ప్రపంచం ముక్కలు ముక్కలై ఇరుకైన గోడల మధ్య మగ్గిపోదో.../ ఆ స్వేచ్ఛా స్వర్గంలోకి, తండ్రీ! నా దేశాన్ని మేల్కొనేట్టు అనుగ్రహించు.

ఏకోశేషితుల్యుడైన ఆ మహాకవి అజరామర గీతం స్ఫూర్తితో, 2026 సంవత్సరంలో సకల శుభాలతో భారతదేశం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్న ఒక భారతీయుని ప్రార్థనను నివేదిస్తాను. ఈ కొత్త సంవత్సరంలో, వర్తమానాన్ని, భవిష్యత్తును నిన్నటి దృక్కోణంతో చూడని కొత్త దృక్పథం భారతీయులలో ప్రభవించాలి. శతాబ్దం క్రితం వందేమాతరం గీతంలో ఏ చరణాలను ఎవరు తొలగించారనే విషయమై ఎంపీలు గంటల తరబడి చర్చలు జరపకూడదు. 1950ల్లో జవహర్‌లాల్ నెహ్రూ ఏమి చేశారు, ఏమి చేయలేదు అన్న విషయాన్ని అప్రస్తుతంగా పరిగణించాలి. అలాగే 17వ శతాబ్దిలో ఔరంగజేబు ఏ దురాగతాలకు పాల్పడ్డాడన్న విషయంపై కాకుండా భావితరాలకు మరింత మెరుగైన భారతదేశాన్ని అందించేందుకు ప్రస్తుత నాయకత్వం ఏమి చేస్తుందన్న దానిపైనే అందరూ దృష్టి పెట్టాలి. ఓటర్ల మద్దతుకై కులపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టని లేదా మతపరమైన చీలికలు సృష్టించని వివేకశీల రాజకీయాలు ప్రభవించాలి. పాలనా సంబంధిత విషయాలకే ప్రాధాన్యమివ్వాలి. ఏ మసీదు కింద ఏ శతాబ్దంలో ఏ ఆలయం ఉన్నదనే విషయమై నిరాధార ఆసక్తి ప్రాధాన్యం పొందకూడదు. ఒక వాట్సాప్ యూనివర్సిటీ కోర్సు స్థాయికి చరిత్రను కుదించకూడదు. మరిన్ని ప్రార్థనా మందిరాలను నిర్మించడానికి కాకుండా నాణ్యమైన వసతులు ఉన్న పాఠశాలలు, ఆస్పత్రులు ఎన్నిటిని నిర్మిస్తున్నారనే విషయం పైనే దృష్టి కేంద్రీకరించాలి. క్రిస్మస్ వేడుకలకు భంగం కలిగిస్తున్న 'లవ్ జిహాద్' పేరిట ముస్లింలపై దురాగతాలకు పాల్పడుతున్న బజరంగ్ దళ్ లాంటి బృందాల కార్యకర్తలకు కఠిన శిక్షలు విధించాలి. అప్పటికీ ఆ సంఘం కార్యకర్తలు తమ దుర్మార్గాలకు స్వస్తి చెప్పని పక్షంలో అటువంటి స్వయం ప్రకటిత హిందూ సంరక్షక బృందాలను నిషేధించాలి. మతతత్వ ధోరణులు, హింసాకాండను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలి. ఈ విషయంలో మాటలకే పరిమితం కాకుండా పటిష' చర్యలు చేపట్టాలి. చట్టపరమైన అధికారం లేకుండా మూక న్యాయం, హింసను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్య పునాదులను దెబ్బ తీసే విజిలంటిజంను తిరస్కరించి, చట్టబద్ధ పాలనతో జవాబుదారీతనంతో వ్యవహరించే పాలనా వ్యవస్థను సమకూర్చే రాజ్యాంగ వాదానికి మరింతగా నిబద్ధమవ్వాలి. బెంగాలీ భాష మాట్లాడుతున్న కారణంగా ఎవరినీ బంగ్లాదేశీయుడుగా ముద్రవేసి దేశం నుంచి గెంటివేయని నాగరిక పాలనా పద్ధతులు వర్ధిల్లాలి. 'చొరబాటుదారు' అనే పదం రాజకీయ బూచి కాకూడదు. 'విద్వేషం' సాధారణ పరిణామం కాకూడదు. 'మనము', 'వారు' అనే తేడాలతో సామాజిక బహిష్కరణలు చోటుచేసుకోకూడదు. ఆధిపత్య ధోరణులకు స్వస్తి చెప్పి, చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానులేనన్న వైఖరితో వ్యవహరించాలి. మనం ఆకాంక్షిస్తున్న భారతదేశంలో పర్యావరణ సంరక్షణకు ప్రతి ప్రభుత్వమూ చిత్తశుద్ధితో పూనుకోవాలి. 'వాయు నాణ్యతా సూచీ' (ఎక్యుఐ) ప్రాధాన్యాన్ని ముఖ్యమంత్రులు గుర్తించాలి. ప్రతి పౌరుడూ నిర్మల వాయువు శ్వాసించే పరిస్థితి కల్పించాలి. పర్యావరణ సున్నిత ప్రదేశాలు ధ్వంసమయ్యేలా మైనింగ్ కార్యకలాపాలను అనుమతించకూడదు. రియల్ ఎస్టేట్ మాఫియాలను కట్టడి చేయాలి. వాతావరణ మార్పు నిరోధాన్ని మాటలకే పరిమితం చేయకుండా, అందుకు కార్యసాధక ప్రణాళికలను రూపొందించి అమలుపరచాలి. ఈ కొత్త సంవత్సరంలో రాజకీయ పార్టీలు కుటుంబ యాజమాన్య సంస్థలుగా ఉండని విధంగా ప్రగతిశీల రాజకీయాలు ప్రభవించాలి. అన్ని రాజకీయ పక్షాలలో అంతర్గత ప్రజాస్వామ్యం పెంపొందాలి. నాయకత్వ నిర?యాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన వారిని అసమ్మతివాదులుగా పరిగణించకూడదు. విమర్శలు, ఆక్షేపణలను తిరుగుబాటుగా భావించకూడదు. చట్టం నుంచి రక్షణకు రాజకీయ విధేయతలు మార్చుకునే పద్ధతి పోవాలి. ప్రతిపక్షాల పాలనలో ఉన్న రాష్ట్రాలపై మాత్రమే దృష్టి పెట్టి ఎన్నికలలో ప్రయోజనాలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను దుర్వినియోగపరచకూడదు. ఎన్నికల సంఘం తన రాజ్యాంగ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించాలి. ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగేందుకు పూచీపడాలి తటస్థ మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరించాలి గానీ ఒక పక్షానికి బి%--%టీమ్‌గా పరిణమించకూడదు. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణను పారదర్శకంగా పరిపూర్తి చేయాలి. ఎన్నికలలో పోటీ చేసే అన్ని పార్టీలకు సమాన అవకాశాలు కల్పించాలి. ఇందుకు ప్రభుత్వ అధికారాల దుర్వినియోగం కాకుండా జాగరూకత వహించడం ఎన్నికల సంఘం విధ్యుక్త ధర్మం. కశ్మీర్ నుంచి కేరళ వరకు ప్రతి భారతీయ పౌరుడినీ సమరీతిలో గౌరవించాలి. దేశంలో ఏదో ఒకచోట ఉగ్రవాద దాడి సంభవించినప్పుడు కశ్మీరీలను వేధింపులకు గురిచేయకూడదు. కశ్మీర్‌ను కేవలం ఒక భూభాగంగా పరిగణించే వైఖరికి స్వస్తి చెప్పి, సమస్త కశ్మీరీల హృదయాలు, మనసులు గెలుచుకునేందుకు చిత్తశుద్ధితో మరింతగా క ృషి చేయాలి. ఉత్తరాది%--%దక్షిణాది తేడాలు, తమిళ్%--%హిందీ భాషా వివాదాలు సమసిపోయేలా వివేకవంతమైన నిర?యాలు తీసుకోవాలి, పటిష' చర్యలు చేపట్టాలి. వైవిధ్యాన్ని బలహీనతగా కాకుండా బలంగా భావించాలి. ఆదాయ అసమానతలు తగ్గించడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం కావాలి. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)కి ఇస్తున్న ప్రాధాన్యాన్ని హ్యూమన్ డిగ్నిటీ ఇండెక్స్‌కు కూడా ఇవ్వాలి. పేదలకు విద్యా వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలి.

## పాత కష్టాలు తొలగేనా?



కేంద్రం ఇటీవల ఉపాధి హామీ చట్టం స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, ఆజీవిక మిషన్-గ్రామీణ్(జీ రామ్ జీ) చట్టాన్ని తీసుకొచ్చింది. ఉపాధి హామీ పథకంలో కూలీల హాజరు, చేసిన పనులకు సంబంధించి బోగస్ రికార్డులను సృష్టిస్తుండటం వల్ల పెద్దయెత్తున ప్రజాధనం పక్కదారి పడుతోందని పలు అధ్యయనాలు తేల్చాయి. మరి వీటిని సరిదిద్ది, నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చడానికి కొత్త చట్టం ఉపకరిస్తుందా? వికసిత్ భారత్ ఆవిష్కరణలో వారిని భాగస్వాములను చేస్తుందా? గ్రామాల్లోని కూలీలకు ఏటా వంద రోజులపాటు పనులు చూపించేందుకు 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ(ఎంజీనరేగా) పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ, దీని అమలులో అనేక లోపాలు పొడచూపాయి. అసలు ఉనికిలో లేని కూలీలనూ... ఎక్కడో నగరాలు, పట్టణాల్లో ఉంటున్నవారిని సైతం ఉపాధి హామీ లబ్ధిదారులుగా చూపి డబ్బులు కాజేసినట్లు వెల్లడైంది. ఈ అక్రమాల్లో కొందరు అధికారుల పాత్ర వెలుగులోకి రావడం విస్మయం కలిగించింది. కూలీలకు చెల్లించిన వేతనాలను అసలుకన్నా చాలా ఎక్కువగా చూపడం, పనుల కోసం కొన్న సామగ్రి విలువను బాగా పెంచి రాయడం, బోగస్ సరఫరాదారులకు చెల్లింపులు జరపడం వంటి పద్ధతుల్లో అవినీతి జరిగినట్లు తెలియవచ్చింది. జవాబుదారీ కోసం సామాజిక ఆడిట్లు నిర్వహించినా, అవి జరగాల్సినంత విస్తృతంగా జరగలేదు. వాటిలో స్థానికుల భాగస్వామ్యం అంతంతమాత్రమే. పైగా ఉపాధి సొమ్ము స్వాహాదారులపై చర్య తీసుకోవడానికి స్థానిక అధికారులు మొరాయిస్తున్నారు. ఎంజీనరేగా కింద వేతనాల చెల్లింపులో విపరీతమైన జాప్యం జరుగుతుండటంతో నిజమైన పనివారిలో పలువురు ఈ పథకానికి దూరంగా ఉంటున్నారు. దాంతో దళారులు బోగస్ పనివారిని చూపి డబ్బులు స్వాహా చేసినట్లు అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి.

గ్రామీణ ఆర్థికానికి ఊతమివ్వాలని...

దేశవ్యాప్తంగా గ్రామ పంచాయతీల స్థాయిలో సాంకేతికంగా, పాలనాపరంగా సుశిక్షితులైన సిబ్బందికి తీవ్ర కొరత ఉంది. ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాల్సిన సిబ్బందికీ ఇటువంటి శిక్షణ లేదు. దాంతో పథకం అమలుకు పకడ్బందీ ప్రణాళికా రచన జరగలేదు. సమర్థ పర్యవేక్షణ కూడా కొరవడింది. ఇదంతా అవినీతిపరులకు అనువుగా మారింది. దీనికి తోడు నరేగా అమలు విపరీతంగా కేంద్రీకృతమైంది. గ్రామాల్లో ఇంటర్నెట్ కనెక్టివిటీ అరకొరగా ఉండటం, హాజరు తీసుకోవడానికి ఉపయోగించే ఎన్ఎంఎంఎస్ యాప్ వంటి కీలకమైన అప్లికేషన్లలో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల నిజంగా అర్హులైన కార్మికుల పేర్లు జాబితా నుంచి అదృశ్యమవుతున్నాయి. స్థానిక పంచాయతీ అధ్యక్షులు, పెత్తందార్లు, దళారులతో అవినీతిపరులైన అధికారులు కుమ్మక్కవుతున్నారు. ఇది అవినీతికి ఎర్రతివాచీ పరుస్తోంది. పైగా, ఎంజీనరేగా చట్టం ద్వారా తమకు లభించే హక్కులు, సౌకర్యాల గురించి చాలామంది గ్రామీణులకు సరైన అవగాహన లేదు. దాంతో అవినీతిపరులు ఇష్టారాజ్యంగా ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తూ వచ్చారు. విస్తృతస్థాయిలో పాతుకుపోయిన ఈ అక్రమాలను అరికట్టి, లోపాలను సవరించి పకడ్బందీగా గ్రామీణ ఉపాధి కల్పించడానికి జీ రామ్ జీ-2025 చట్టాన్ని తీసుకొచ్చినట్లు కేంద్రం చెబుతోంది. గ్రామీణ ఉపాధి కల్పనా వ్యవస్థను ఆధునికీకరించి, సమర్థంగా అమలు చేయడంతో పాటు యావత్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకూ ఊతమివ్వాలన్నది కొత్త శాసన లక్ష్యమని పేర్కొంటోంది. ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకొచ్చిన 'జీ రామ్ జీ' ద్వారా ఏడాదిలో మొత్తం పనిదినాలను 150కి పెంచుతారు. ఎంజీనరేగా కింద గ్రామీణ కుటుంబాలు దరఖాస్తు పెట్టుకుంటేనే పనులు చూపించేవారు. 'జీ రామ్ జీ' పథకం మాత్రం అందుబాటులోని నిధులను ఉపయోగించుకుంటూ, అవసరమైన పనులకు గ్రామీణులను నియోగించాలని ఉద్దేశిస్తోంది. ఎంజీనరేగాకు కేంద్రమే పూర్తిగా నిధులిచ్చేది. 'జీ రామ్ జీ' కోసం రాష్ట్రాలు సైతం నిధులు కేటాయించాల్సి ఉంటుంది. దీనివల్ల రాష్ట్రాలపై ఆర్థికపరమైన బాధ్యతతో పాటు నిబద్ధత, జవాబుదారీతనం కూడా పెరుగుతాయి. గ్రామాల్లో రహదారుల నిర్మాణం, కాలువల తవ్వకం, ప్రభుత్వ భవనాల నిర్మాణం వంటి ప్రజా పనులను మాత్రమే కాకుండా... వ్యవసాయ కార్యకలాపాలు, గ్రామీణార్థికానికి ఊతమిచ్చే పనులను కూడా 'జీ రామ్ జీ' పథకం పరిధిలోకి తీసుకొస్తారు. దీని కింద సక్రమంగా చెల్లింపులు జరపడానికీ, జవాబుదారీతనాన్ని పెంచడానికీ డిజిటల్ సాంకేతికతను ఉపయోగిస్తారు. తద్వారా పారదర్శకత పెరుగుతుంది.

లోపాలను తక్షణమే సరిదిద్దాలి...

దిల్లీ, చండీగఢ్‌లు మినహా దేశవ్యాప్తంగా 741 జిల్లాల్లోని 2.69 లక్షల పంచాయతీల్లో 12.15 కోట్ల మందికి ఎంజీనరేగా ద్వారా లబ్ధి చేకూర్చినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి పార్లమెంటు స్థాయీ సంఘానికి వెల్లడించారు. ఎంజీనరేగా లబ్ధిదారుల్లో సగం మంది మహిళలు కాగా, 36శాతం మంది షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన వారున్నట్లు కార్యదర్శి నివేదించారు. ఈ నేపథ్యంలో 'జీ రామ్ జీ' పథకంపై రాజకీయ పార్టీలు, గ్రామీణాభ్యుదయ విధాన నిపుణుల నుంచి రకరకాల వ్యాఖ్యలూ సలహాలూ వినవస్తున్నాయి. పనిదినాల పెంపు ద్వారా లబ్ధిదారులకు నిజంగా ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం జాగ్రత్త వహిస్తుందా అని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. సకాలంలో వేతనాలు చెల్లించడం, నిర్వహణాపరమైన లోపాలను సరిదిద్దడం వంటివి తక్షణం జరగకపోతే కొత్త పథకంతో ప్రయోజనాలు నామమాత్రమే అవుతాయని అవి హెచ్చరిస్తున్నాయి. ఎంజీనరేగా ద్వారా ఏడాదిలో వంద రోజుల పాటు పనిదినాలను చూపాల్సి ఉన్నా, చాలా రాష్ట్రాల్లో సగటున 50 రోజులతోనే సరిపెట్టినట్లు వివిధ అధ్యయనాలు తేల్చాయి. ఈ లోపాన్ని సరిదిద్దడానికి శ్రద్ధ వహించాలని రాష్ట్రాలను కోరినట్లు కేంద్రం రాజ్యసభకు తెలిపింది. 'జీ రామ్ జీ' చట్టానికి సంబంధించిన నియమ నిబంధనలను వచ్చే ఆరు నెలల్లో రూపొందించిన తరవాతే దాన్ని అమలు చేస్తారు. 'జీ రామ్ జీ' చట్టం గ్రామీణులకు నికరంగా మరిన్ని పనిదినాలు కల్పించడానికీ, పల్లెల్లో మౌలిక వసతులను విస్తరించడానికీ తోడ్పడుతుందని ప్రభుత్వం ఉద్ఘాటిస్తోంది. అదెంతవరకు నిజమవుతుందో చూడాలి!

## ఆ రెండింటిపై మోజు తగ్గితే మేలు!



వెండి బంగారాలపై భారతీయుల మోజు దేశానికి రికార్డు స్థాయిలో వాణిజ్య లోటు తెచ్చిపెడుతోంది. ఆర్థిక స్థిరత్వానికీ చేటు కలిగిస్తోంది. 2024తో పోలిస్తే 2025 అక్టోబరు నాటికి దేశీయంగా పసిడి దిగుమతులు మూడింతలు పెరిగి 1,472 కోట్ల డాలర్లకు చేరాయి. వెండి దిగుమతులేమో అయిదు రెట్లు పెరిగాయి. ఈ దిగుమతుల వల్ల మన విదేశీ మారకద్రవ్య నిల్వలు హరించుకుపోయి, రూపాయి విలువ పడిపోతుంది. పర్యవసానంగా ద్రవ్యోల్బణం పెరిగిపోతుంది. ఈ పరిస్థితిని ఎలా అధిగమించాలి? పసిడి ధగధగలు చూడటానికి కన్నులపండువగా ఉన్నా దానివల్ల ఉత్పత్తి, ఉత్పాదకత పెరగవు. మనం కొనే బంగారం బీరువాలు, బ్యాంకు లాకర్లలో మూలుగుతుందే తప్ప... పరిశ్రమల స్థాపనకూ, నూతన సాంకేతికతల స ృష్టికీ, ఉపాధి కల్పనకూ ఏమాత్రం తోడ్పడటం లేదు. వెండి బంగారాలపై వంద కోట్ల డాలర్లు ఖర్చుపెడుతున్నామూ అంటే- ఉత్పత్తిని పెంచడానికి కావాల్సిన యంత్రాలు, ముడిసరకులు, ఇంధనం, సాంకేతికతల దిగుమతులకు అవసరమైన విదేశీ మారక ద్రవ్యానికి అంతమేర కోత పెడుతున్నామని అర్థం. జీఎస్టీ తగ్గడానికి తోడు దసరా, దీపావళి పండుగలు రావడంతో చాలామంది బంగారం దుకాణాలకు ఎగబడ్డారు. దీనికి పెళ్లిళ్ల సీజనూ తోడైంది. కేవలం అయిదు పండుగ దినాల్లోనే మనవాళ్లు ఏకంగా 1100 కోట్ల డాలర్ల విలువైన బంగారం, వెండిని కొనుగోలు చేశారు! ప్రపంచ ఆర్థిక పరిస్థితులు సజావుగా లేకపోవడంతో బంగారం, వెండిపై పెట్టుబడి పెట్టడమే మంచిదనే భావన కూడా కొనుగోళ్లకు ఊతమిచ్చింది.


### పొదుపు పథకాలతో కళ్లెం...

దేశీయంగా వెండి బంగారాలు, యంత్రాలు, చమురు దిగుమతులు పెరగడం... ట్రంప్ సుంకాలతో ఎగుమతులు దెబ్బతినడం వంటివన్నీ కలిసి రూపాయి క్షీణతకు కారణమయ్యాయి. ఎగుమతులకన్నా దిగుమతులు ఎక్కువైనప్పుడు డాలర్ల కోసం వెతుక్కోవాల్సి వస్తుంది. డాలర్లకు గిరాకీ పెరిగితే రూపాయి విలువ పడిపోతుంది. డిసెంబరులో ఒక డాలర్‌కు 90 రూపాయల చొప్పున చెల్లించాల్సి వచ్చింది. రూపాయి విలువ తగ్గితే చమురు, ఎలక్ట్రానిక్స్, వంటనూనెల దిగుమతులు ఖరీదవుతాయి. ఫలితంగా భారీ వాణిజ్య లోటు, ధరల పెరుగుదల, కుటుంబాలూ వ్యాపారాలపై ఒత్తిడి పెరగడం వంటివి సంభవిస్తాయి. అక్కడికీ రిజర్వు బ్యాంకు రూపాయి విలువను నిలబెట్టడానికి డాలర్లను విక్రయించినా అది ఏ మూలకూ చాల్లేదు. వెండి బంగారాల సంగతి అటుంచితే, భారత్ ఇప్పటికీ తన ఇంధన అవసరాల కోసం విదేశీ చమురు దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఉత్పాదక యంత్రాలను, ఎలక్ట్రానిక్ సాధనాలను దిగుమతి చేసుకోక తప్పడం లేదు. మేకిన్ ఇండియా, ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం(పీఎల్ఐ) వంటివి ఎగుమతుల వ ృద్ధికి పెద్దగా తోడ్పడటం లేదు. 40శాతం కార్మికులకు ఉపాధి చూపే సేద్యరంగం ఇప్పటికీ నూనె, పప్పు గింజల్లో స్వావలంబన సాధించలేకపోయింది. దాంతో పెద్దయెత్తున మారక ద్రవ్యాన్ని చెల్లించి వాటిని విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఐటీ, బీపీవో ఎగుమతుల వల్ల విదేశీ ద్రవ్యం లభిస్తున్నా, అందులో చాలాభాగం బంగారం, వెండి, చమురు దిగుమతులకే చెల్లిపోతోంది. ప్రస్తుతం ఇండియా దగ్గర సుమారు 60,000 కోట్ల డాలర్ల విలువైన విదేశీ ద్రవ్య నిల్వలున్నాయి. రూపాయి విలువను నిలబెట్టడానికి వాటిని విక్రయించినా, వాణిజ్య లోటు భర్తీకి ఉపయోగించినా ఉన్న నిల్వలు హరించుకుపోతాయి. ఈ పరిస్థితి నుంచి గట్టెక్కాలంటే అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని వేగంగా కుదుర్చుకుని, సుంకాలను తగ్గించుకోవాలి. తరవాత బంగారం, వెండి దిగుమతులపై అదనపు సుంకాన్ని విధించైనా వాటి కొనుగోళ్లకు అడ్డుకట్ట వేయాలి. వెండి బంగారాల కన్నా భద్రమైన, అధిక లాభదాయకమైన పెట్టుబడి, పొదుపు పథకాలను ప్రజలకు అందించాలి. ప్రభుత్వ బంగారం బాండ్ల పథకంలో మదుపును ప్రోత్సహించాలి.

రూపాయి విలువ పడిపోతే...

ఎగుమతుల కోసం అమెరికాపై అధికంగా ఆధారపడటాన్ని తగ్గించడానికి ఇప్పటికే బ్రిటన్, న్యూజిలాండ్ తదితర దేశాలతో భారత్ స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందాలు(ఎఫ్‌టీయే) కుదుర్చుకుంది. ఐరోపా సమాఖ్యతోనూ అలాంటి ఒప్పందమే కుదరనుంది. ఆసియాన్, గల్ఫ్ దేశాలు, ఆస్ట్రేలియాతోనూ ఎఫ్‌టీయేలను కుదుర్చుకోవాలి. రైతులు అధిక ఆదాయాన్నిచ్చే పంటలను సాగు చేయాలి. పప్పు, నూనె గింజల దిగుమతులను నిలిపేయడానికి వాటిని స్వదేశంలోనే భారీగా ఉత్పత్తిచేయాలి. పునరుత్పాదక ఇంధన వనరులతో విద్యుదుత్పాదన పెంచి చమురు దిగుమతులు తగ్గించాలి. రూపాయి విలువ పడిపోతే పెట్రోల్, డీజిల్ ధరలు, స్మార్ట్‌ఫోన్లు, మందుల ధరలు పెరిగిపోతాయని ప్రజలు గ్రహించాలి. మన విధానకర్తలు బంగారం, వెండి వేలంవెర్రిని తగ్గంచడానికి గట్టిచర్యలు తీసుకోవాలి. అత్యాధునిక సాంకేతికతతో అంతర్జాతీయంగా పోటీపడే స్థాయి వస్తుసేవలను ఉత్పత్తిచేసి ఎగుమతి చేయాలి. ఇందుకు శీఘ్ర కార్యాచరణ అత్యావశ్యకం.

## కొనసాగుతున్న ఆంధ్రా నీటి దోపిడి!



పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన చర్చ తీవ్రమవుతున్న నేపథ్యంలో 2004 నుంచి 2014 వరకు జరిగిన తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలు నెమరు వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఖాయం, వీలైనంత వరకు రాష్ట్ర విభజనను అడ్డుకునే ప్రయత్నం చేద్దాం. ఒకవేళ విడిపోతే ఆంధ్రా ప్రయోజనాలు కాపాడుకోవడం ఎలా?' అని ఆంధ్ర ప్రాంత నాయకులు కుట్రలు పన్నుతున్న రోజులు. 2004లో అధికారం కోసం టీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకున్నప్పుడు ఈ ఆలోచనలు తీవ్రరూపం దాల్చాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే 'జలయజ్ఞం' పేరుతో ప్రాజెక్టులు మొదలుపెట్టిన వైఎస్ 2004 నుంచి 2009 నాటికి రాయలసీమలో ఏకంగా 400 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను నిర్మించారు. దాంతోపాటు రాయలసీమకు ప్రధానంగా నీటిని తరలించే పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కులకు పెంచారు. సరిగ్గా అదే సమయంలో తెలంగాణలో మొదలుపెట్టిన ప్రాజెక్టులు నత్తనడకన సాగాయి. 2014లో తెలంగాణ ఏర్పడేనాటికి కల్వకుర్తి ఎత్తిపోతల కింద సాగునీరందింది 13 వేల ఎకరాలకు మాత్రమే. ప్రాణహిత చేవెళ్ల, నెట్టెంపాడు, ఎల్లంపల్లి, కాంతనపల్లి, దుమ్ముగూడెం, ఎస్ఎస్ టెయిల్‌పాండ్, ఇందిరాసాగర్ ఎత్తిపోతల పథకాలేవీ పూర్తికాలేదు. ఆ పదేండ్లలో వాటికింద ఒక్క ఎకరానికీ సాగునీరు అందలేదు. అలీసాగర్, భీమా, గుత్ప, సుద్దవాగు ఎత్తిపోతల కింద పాక్షికంగా సాగునీరందించారు. ఆంధ్ర ప్రాజెక్టులు శరవేగంగా పూర్తిచేసి తెలంగాణ ప్రాజెక్టులను ప్రారంభించి పక్కనపెట్టారు. తెలంగాణలో ప్రారంభించిన ప్రాజెక్టులు కూడా సాగునీరు అందించడానికి అనువుగా ఉండకూడదన్న ఆలోచనతో ప్రారంభించినవే. దీనికి ప్రధాన ఉదాహరణ ప్రాణహిత చేవెళ్లను నీటి లభ్యత లేని తుమ్మిడిహెట్టి వద్ద ప్రతిపాదించడం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జూరాల ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఎత్తిపోసుకోవాలని చెప్పడం. అసలు 2014లో తెలంగాణ ఏర్పడేనాటికి జూరాల కింద ప్రతిపాదించిన లక్షా 2 వేల ఎకరాలకు పూర్తిస్థాయిలో సాగునీరందించిన పరిస్థితి లేదు. ఇక జూరాల మీద ఆధారపడ్డ రాజీవ్‌భీమా స్టేజ్-1, స్టేజ్-2, కోయిల్‌సాగర్, జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి 5.48 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్నది. జూరాల ప్రాజెక్టుకు ట్రిబ్యునల్ 17.84 టీఎంసీలను కేటాయించింది. ప్రాజెక్టు పూర్తిగా అందుబాటులోకి వచ్చే సమయానికే దాని గరిష' నీటి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలకు పడిపోయింది. ప్రస్తుత లైవ్ కెపాసిటీ 6.8 టీఎంసీలు మాత్రమే. అటువంటి ప్రాజెక్టు మీద ఆధారపడి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను నిర్మించాలని వాదించడం పాలమూరు గొంతు కోయడమే అవుతుంది. ఇక కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని మేడిగడ్డ వద్ద నిర్మించడం మీద కూడా ఇదే వితండవాదం నడుస్తుండటం గమనార్హం. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 45 టీఎంసీల నీళ్లు కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఏడాది కిందట కేంద్రం తిప్పిపంపినా దానిని ఆమోదించుకునేందుకు ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో గత రెండేండ్లుగా తట్టెడు మట్టి ఎత్తకుండా, కాలువల టెండర్లను కూడా రద్దు చేయడం మీద ఈ ప్రభుత్వ నిష్క్రియపరత్వాన్ని కేసీఆర్ గొంతు విప్పి ప్రశ్నించారు. దీంతో కాంగ్రెస్ సర్కా రు వెన్నులో వణుకు మొదలైంది. దీంతో పాలమూరు రంగారెడ్డిని జూరాల కింద చేపట్టకపోవడంతోనే కేంద్రం నుంచి అడ్డంకులు వస్తున్నాయని, ఉమ్మడి ప్రాజెక్టు అయిన శ్రీశైలం బ్యాక్ వాటర్ మీద ఆధారపడి ఎందుకు నిర్మించారని ప్రశ్నిస్తున్నారు. 215 టీఎంసీల శ్రీశైలంను కాదని ఆరున్నర టీఎంసీల జూరాల మీద ఆధారపడి నిర్మించాలన్నప్పుడే కాంగ్రెస్ నాయకుల తెలివేమిటో తెలిసిపోతుంది. దీంతో పాటు క ృష్ణా? జలాలు 299 టీఎంసీలు చాలంటూ కేసీఆర్ సంతకం పెట్టారని ఇంకో దుష్ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ విభజన సమయంలో కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం తీసుకున్న నిర?యమది. దీంతో తెలంగాణ ఏర్పడిన తర్వాత తాత్కాలికంగా ఆ ఏడాది వరకు 299 టీఎంసీలకు ఒప్పుకొన్నది వాస్తవమైనా, దాంతో పాటు క ృష్ణా? జలాల్లో వాటా తేల్చడానికి ట్రిబ్యునల్ ఏర్పాటుచేయాలని కోరారు. అధికారంలోకి వస్తే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇస్తామని ప్రధాని అభ్యర్థి హోదాలో 2014లో మహబూబ్‌నగర్ బహిరంగ సభలో వాగ్దానం చేసిన నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చి పన్నెండేండ్లయినా కనీసం క ృష్ణా? జలాల్లో తెలంగాణ వాటాను తేల్చలేదు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి కేంద్రాన్ని ఒక్క బీజేపీ నాయకుడు అడిగిన దాఖలాలు లేవు. క ృష్ణా?, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా తేల్చేనాటికి తెలంగాణలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు అందుబాటులో ఉండాలన్న సంకల్పం కేసీఆర్‌ది. అందుకే, అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా శరవేగంగా పూర్తిచేసి సాగునీరు అందుబాటులోకి తెచ్చారు. అదే సమయంలో గోదావరి మీద కాళేశ్వరం ఎత్తిపోతల కింద 37 లక్షల ఎకరాలకు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కింద 12.5 లక్షల ఎకరాలకు, సీతారామ ఎత్తిపోతల పథకం కింద 6.74 లక్షల ఎకరాలకు, సమ్మక్కసాగర్ కింద 6.21 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు శ్రీకారం చుట్టారు. నత్తనడకన సాగుతున్న దేవాదుల ఎత్తిపోతల, కల్వకుర్తి ఎత్తిపోతల, భీమా, నెట్టెంపాడు, ఎల్లంపల్లిలను పూర్తిచేశారు. కోయిల్‌సాగర్ కింద తొలిసారి ఆయకట్టుకు సాగునీరందించారు. అంతేకాకుండా మిషన్ కాకతీయ కింద 46,531 చెరువులు, కుంటలను పునరుద్ధరించారు. కేంద్రం నిధులు ఇవ్వదన్న ఆలోచనతో కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల పథకాలను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించారు. అయితే, తెలంగాణ ఉద్యమంలో ఆంధ్రా మీడియా ఎలాంటి పాత్ర పోషించిందో తెలంగాణ సమాజానికి అంతా తెలుసు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివ ృద్ధి మీద విషం చిమ్మిన ఈ మీడియా, బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్‌రెడ్డి దున్నపోతు ఈనిందంటే దూడను కట్టేస్తామంటూ తలుగు చేతిలో పట్టుకుంటున్నది. తెలంగాణ ప్రాజెక్టుల మీద, తెలంగాణ ప్రయోజనాల మీద కేసీఆర్‌కు ఉన్న చిత్తశుద్ధిని, సంకల్పాన్ని ఈ మీడియా ప్రశ్నిస్తుండటం ఆశ్చర్యంగా ఉన్నది. పాలమూరు ఎత్తిపోతలపై కేసీఆర్ ప్రశ్నించగానే ఈనాడు దినపత్రిక మెయిన్ ఎడిషన్‌లో ఒక బ్యానర్ వార్త రాసింది. 'పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్ బీఆర్ఎస్ హయాంలోనే కేంద్రం వెనక్కి పంపిందని రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా తెలిసింది' అని అందులో పేర్కొన్నది. కానీ, 2024 డిసెంబర్‌లో కేంద్రం డీపీఆర్‌ను

## యోగా బోధకురాలిని సన్మానించిన ఓదెల సర్పంచ్ సతీష్...



ఓదెల,**ఆకాంక్ష జనవరి 02:** ఓదెల మండల కేంద్రానికి చెందిన తాళ్ళ చరణ్ సతీమణి గజవెల్లి మౌనిక పోత్కపల్లి ఆరోగ్య మందిరంలో యోగా బోధకురాలిగా ఒక సంవత్సరం పాటు నియమితులైన సందర్భంగా ఓదెల సర్పంచ్ సతీష్ ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో ముందుండి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, అటువంటి వారిని ప్రోత్సహించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. యోగా బోధకురాలు మౌనికను ప్రోత్సహిస్తున్న ఆమె భర్త చరణ్‌ను కూడా ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు రాపెల్లి రాజయ్య పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ల 2026 దినసరి క్యాలెండర్ ఆవిష్కరణ...



నాగర్‌కర్నూల్, **ఆకాంక్ష జనవరి 02:** నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ల 2026 సంవత్సరపు దినసరి క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను నాణ్యతతో నిర్వహించాలని సూచించారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణలో ల్యాబ్ సేవలు కీలకమని పేర్కొంటూ, సమయపాలన, ఖచ్చితత్వం, బాధ్యతాయుత సేవలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ సంఘం అధ్యక్షులు పి. కళ్యాణ్ క ృషా?రావు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు నారాయణ, ఆంజనేయులు, సహాయ కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, సభ్యులు నాగరాజ్, శశి కుమార్, శ్రావణ్ కుమార్, సత్తయ్య పాల్గొన్నారు. అలాగే హెల్త్ ఎడ్యుకేటర్లు ఓ. శ్రీనివాసులు, రాజగోపాల చారి, ఆకుతోట మధుమోహన్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జిల్లా వ్యాప్తంగా ల్యాబ్ టెక్నీషియన్ల సమిష్టి క ృషితో ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందుతాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## ఈనెల 8న ఉచిత కంటి చికిత్స శిబిరం...

నాగర్ కర్నూల్,**ఆకాంక్ష జనవరి 02:** జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఈ నెల 8వ తేదీ గురువారం నాడు ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహించనున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి. శివారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామక ృష? టాకీస్ రోడ్డు లో గల శోభ ఆప్టికల్ ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి ఈ శిబిరం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన రోగులకు తగిన చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా క్యాటరాక్ట్ సమస్యతో బాధపడుతున్న రోగులను ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి, ఎనుగొండ, మహబూబ్‌నగర్‌కు తరలించి అక్కడ ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు వివరించారు. అలాగే శిబిరానికి హాజరయ్యే రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు ప్రతిరోజూ నిర్వహించనున్నట్లు తెలిపారు. శిబిరానికి వచ్చే వారు తప్పని సరిగా ఆధార్ కార్డు, ఓటర్ కార్డు లేదా రేషన్ కార్డు జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శిబిరానికి సంబంధించిన మరిన్ని వివరాలకు 9440454284, 8106333324 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.


## దేవాలయాల ధూప దీప నైవేద్య పథకం మంజూరు...



గోదావరిఖని టౌన్,**ఆకాంక్ష జనవరి 02:**మంథని నియోజకవర్గ పరిధిలోని పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉన్న పలు దేవాలయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధూప%--నైవేద్య పథకం కింద మంజూరు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కోరిన వెంటనే స్పందించిన ప్రభుత్వం, నియోజకవర్గంలోని మొత్తం 24 దేవాలయాలకు ఈ పథకాన్ని మంజూరు చేసింది. ఈ పథకం అమలుతో దేవాలయాల్లో నిత్య పూజలు, ధూప%--%దీపారాధనలు, నైవేద్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించేందుకు ఆర్థిక భరోసా కలగనుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా మారుతుందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పథకం మంజూరు చేయించినందుకు ముస్త్యాల గ్రామ ప్రజలు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు, అలాగే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్త్యాలలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్త్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సుందిల్ల క ృష?, ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి, ఉపాధ్యక్షుడు సుధామల మొగిలి, నడిపెల్లి రాజేశ్వరరావు, నడిపెల్లి రామ్మోహన్ రావు, సుందిల్ల సురేశు, సుంకరి పోతారాజు, గోసిక నర్సయ్య, నీలం శ్రీనివాస్, మండల రాములు తదితరులు పాల్గొని మంత్రులకు క ృతజ్ఞతలు తెలియజేశారు. దేవాలయాల అభివ ృద్ధికి, సంప్రదాయ పూజా విధానాల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

### స్వఛ్ఛంద రక్తదాన శిబిరంలో

## 30 యూనిట్ల రక్త సేకరణ...



నాగర్‌కర్నూల్, **ఆకాంక్ష జనవరి 02:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో శుక్రవారం స్వఛ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి. శేఖర్ ప్రారంభించారు. శిబిరం ద్వారా మొత్తం 30 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి. హనుమంతు రావు,నాగర్‌కర్నూల్ జిల్లా లైన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ హాకీమ్ విశ్వప్రసాద్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, సభ్యులు ప్రేమ్ కుమార్ రెడ్డి, మౌనిక రెడ్డి తదితరులు స్వయంగా రక్తదానం చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. జిల్లా యువశక్తి సభ్యులు, యువతతో పాటు ఆసుపత్రి నర్సింగ్ అధికారులు కూడా ఉత్సాహంగా రక్తదానంలో పాల్గొన్నారు. రక్తదానం చేసిన వైద్యులు, నర్సింగ్ అధికారులు, యువత, లైన్స్ క్లబ్ సభ్యులను డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి. శేఖర్ ప్రత్యేకంగా అభినందించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో కీలకమని పేర్కొన్నారు. రక్తదాతలకు బ్లడ్ డోనర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ ఏ. రోహిత్, లైన్స్ క్లబ్ ప్రాంతీయ సభ్యులు, జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, రాధాక ృష?, తేప్ప శ్రీనివాసులు, దర్శి రాజయ్య, లక్ష్మీ నరసింహ గౌడ్, యువశక్తి సభ్యులు మధు, నర్సింగ్ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఆంజనేయులు గౌడ్, ఫయాజ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డిసెంబరులో ౯౦ శాతం ఉత్పత్తి సాధించిన ఆర్జీ వన్ ఏరియా...

### జీఎం లలిత్‌కుమార్ వెల్లడి




గోదావరిఖని,**ఆకాంక్ష జనవరి 02:** ఆర్జీ వన్ ఏరియా వార్షిక లక్ష్యాలతో పాటు డిసెంబర్ మాసంలో 90 శాతం ఉత్పత్తిని సాధించిందని ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆర్జీవన్ జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ మాసానికి 4 లక్షల 4 వేల టన్నుల లక్ష్యానికి గాను 3 లక్షల 62 వేల టన్నుల ఉత్పత్తి సాధించామని చెప్పారు. అలాగే వార్షికంగా 33 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 29 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించామని వివరించారు. ఉత్పత్తితో పాటు కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమం పట్ల కూడా ఆర్జీ వన్ ఏరియా పూర్తి చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. కార్మిక కుటుంబాలకు శుద్ధ జలాన్ని అందించేందుకు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టిన రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ పనులు తుది దశకు చేరాయని తెలిపారు. ఆర్జి%--%వన్ ఏరియాలో ఐదు పబ్లిక్ పార్కులు,14 గార్డెన్లను అభివ ృద్ధి చేసినట్లు చెప్పారు. అలాగే రూ.1.59 కోట్ల సిఎస్ఆర్ నిధులతో రాజీవ్ రహదారి వెంబడి 24 కిలోమీటర్ల మేర మొక్కలు నాటించినట్లు వెల్లడించారు. రూ.3 వేల కోట్ల వ్యయంతో 500 మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటు పనులను వ్యాప్కస్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఎస్‌బీఐ, యూబీఐ, కెనరా బ్యాంకు ఖాతాదారులైన కంపెనీ ఉద్యోగులకు రూ.1.15 కోట్ల ప్రమాద బీమా కల్పించామని చెప్పారు. కాంట్రాక్టు ఉద్యోగుల కోసం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ద్వారా రూ.30 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని, అలాగే వారికి ఈఎస్‌ఐ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గుండె సంబంధిత వ్యాధుల చికిత్స కోసం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో క్యాథ్‌ల్యాబ్ నిర్మాణం శరవేగంగా కొనసాగుతోందని జీఎం పేర్కొన్నారు. సమ్మక్క%--%సారలమ్మ జాతర అభివ ృద్ధి పనులకు రూ.3 కోట్ల నిధులు కేటాయించనున్నట్లు, ఆర్జీ వన్ ఏరియాలో 533 కొత్త క్వార్టర్ల నిర్మాణానికి అనుమతులు లభించినట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఓ 2 జీఎం కే. చంద్రశేఖర్, ఏజీఎం ఐఈ ఆంజనేయులు, ఏసీఎంఓ డాక్టర్ అంబికా, డీజీఎం సివిల్ వరప్రసాద్, డీజీఎం ఫారెస్ట్ కర?, డీజీఎం ఏడబ్ల్యూఎస్ జితేంద్ర సింగ్, డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయ్, డీజీఎం ఎక్స్‌ప్లోరేషన్ రమేష్, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, పర్సనల్ జీఎం ఎం. రవీందర్ రెడ్డి, డివైపిఎం వేణు, సీనియర్ పీవో శ్రావణ్ కుమార్, హనుమంత రావు, అధికారులు బ్రహ్మాజీ, నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమం ఉధృతం...

### నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి విస్తృత సమావేశం...




నాగర్ కర్నూల్, **ఆకాంక్ష జనవరి 02:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి వరకు విస్త ృత ఉద్యమాలు చేపడతామని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నేతలు ప్రకటించారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి విస్త ృత సమావేశం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికులకు తీవ్ర నష్టం కలిగించేలా నవంబర్ 1 నుంచి నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చిందని విమర్శించారు. అదే విధంగా విద్యుత్ సవరణ బిల్లు 2025, ఇన్సూరెన్స్ రంగాల్లో ప్రైవేటు పెట్టుబడుల ప్రోత్సాహం, రైతులకు నష్టం కలిగించే రైతు చట్టాల అమలుకు ప్రయత్నాలు చేస్తున్నదని ఆరోపించారు. వామపక్షాల పోరాటాల ఫలితంగా వ్యవసాయ కూలీలకు రక్షణగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, దాని స్థానంలో విబిజి రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపుమాపాలని బీజేపీ ప్రభుత్వం చూస్తోందని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక నిర?యాలపై దేశ వ్యాప్తంగా క్షేత్రస్థాయి వరకు విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామానికి వెళ్లి రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులను కలుసుకుంటామని తెలిపారు. ఈ నెల 10, 11 తేదీల్లో ప్రతి మండల కేంద్రంలో జీపి జాత నిర్వహించి విస్తృత ప్రచారం చేపడతామని, ఈ నెల 19న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులతో భారీ ప్రదర్శనతో పాటు బహిరంగ సభ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల ముందు ఎండగడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు, ఉపాధ్యక్షులు వి. పర్వతాలు,పొదిలి రామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు నరేందర్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ గా జాడి ప్రభాకర్ నియామకం...




మంథని, **ఆకాంక్ష జనవరి 02:** పెద్దపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా మంథని మండలం ఆరెంద గ్రామానికి చెందిన జాడి ప్రభాకర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎం. రవీందర్ శుక్రవారం నియామక పత్రాన్ని జాడి ప్రభాకర్‌కు అందజేశారు. జాడి ప్రభాకర్ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించడంపై జిల్లా వ్యాప్తంగా హర్షం తెలియజేశారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల ద ృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పేదల హక్కుల కోసం పోరాటం చేయడమే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హుల వరకు చేరేలా క ృషి చేసిన వ్యక్తిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ 1989 ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అదే సమయంలో చట్టాన్ని దుర్వినియోగం చేసే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తానని స్పష్టం చేశారు. ఎస్సీ%--%ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ద్వారా జిల్లాలో జరుగుతున్న అట్రాసిటీ కేసులపై పర్యవేక్షణ, బాధితులకు న్యాయం అందేలా చర్యలు, అధికారుల పనితీరుపై సమీక్ష వంటి అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారిస్తానని తెలిపారు. సామాజిక సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం అందరి సహకారంతో ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన నూతనంగా

## గెలుపొందిన వార్డు సభ్యులు...




కొమురవెల్లి, **ఆకాంక్ష జనవరి 02:** గౌరాయపల్లి గ్రామంలో రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. గ్రామాభివ ృద్ధి దిశగా స్పష్టమైన ప్రణాళిక లేకుండా స్వార్థపూరిత ఆలోచనలతో వ్యవహరిస్తున్న నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వైఖరికి నిరసనగా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ఏడుగురు వార్డు సభ్యులు బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక మండల పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు సభ్యుల్లో 1వ వార్డు నుంచి బొచ్చు రజిత కిషన్ యాదవ్, 3వ వార్డు నుంచి బొచ్చు సంతోష్ సంపత్ యాదవ్, 4వ వార్డు నుంచి దొంతర బోయిన బాబు, 5వ వార్డు నుంచి మాచర్ల యాదగిరి, 8వ వార్డు నుంచి తాడూరి బాబు, 9వ వార్డు నుంచి దొంతరబోయిన సౌందర్య బాబు, 10వ వార్డు నుంచి చంచల రాజవ్వ కనకయ్య ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీతోనే గ్రామ అభివ ృద్ధి సాధ్యమని, ప్రభుత్వ సహకారంతో అభివ ృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలవుతాయని తెలిపారు. గ్రామాభివ ృద్ధి కోసం అధికార పార్టీలో చేరామని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివ ృద్ధికి తమ వంతు క ృషి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయశక్తులా పని చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ బొచ్చు ఎల్లయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు మాట్ల మురళి, గ్రామ కాంగ్రెస్ నాయకులు బొచ్చు కనకయ్య, ఎం.డి. రేష్మ, వాలాద్రి అంజిరెడ్డి, యూత్ నాయకులు రాకేష్ గౌడ్, సాయిక ృష?, శ్రీకాంత్, స్వామి నవీన్, టి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు...






జనగామ, **ఆకాంక్ష జనవరి 02:** జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలను జనగామ నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం సహా పలు ప్రాంతాల్లో వేడుకలు సందడి వాతావరణంలో కొనసాగాయి. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కొమ్మూరి ప్రతాపరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సినీ దర్శకుడు ఎస్‌వీ క ృషా?రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై కొమ్మూరి ప్రతాపరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన చేతుల మీదుగా కేక్ తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌వీ క ృషా?రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ కాలంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి గారు తన వంతు పోరాటం చేసి ప్రజల పక్షాన నిలబడ్డారని ప్రశంసించారు. ఉద్యమంలో తన కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహించిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అలాగే జనగామ నియోజకవర్గ అభివ ృద్ధి కోసం కొమ్మూరి ప్రతాపరెడ్డి గారు చేసిన క ృషిని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా తపస్పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం ఆయన నిరంతరం శ్రమించి రైతులకు నీటి భద్రత కల్పించాలనే సంకల్పంతో ముందుకు సాగారని పేర్కొన్నారు. ఇలాంటి నాయకత్వం నియోజక వర్గానికి అవసరమని అభిప్రాయ పడ్డారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జన్మదిన వేడుకలు ఉత్సాహంగా, ఐక్యతను చాటుతూ కొనసాగాయి.

## ఎంఆర్సీ పాఠశాలపై జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ...

### ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల సామర్థ్యాలపై సమగ్ర పరిశీలన...

### మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ప్రత్యేక ద ృష్టి..



నాగర్ కర్నూల్ టౌన్,**ఆకాంక్ష జనవరి 02:** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంఆర్సీ) బిజినపల్లిని జిల్లా విద్యాధికారి ఏ. రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, బోధన విధానం, పరిపాలనా వ్యవస్థపై ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు వివరాలను పరిశీలించిన జిల్లా విద్యాధికారి తరగతి గదిలో ఉపాధ్యాయురాలి బోధనను ప్రత్యక్షంగా గమనిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల అభ్యాస స్థాయి, పాఠ్యాంశాలపై అవగాహన, స ృజనాత్మకతను ప్రశ్నల ద్వారా తెలుసుకున్నారు. పిల్లలు ఇచ్చిన సమాధానాలు, వారు ప్రదర్శించిన ప్రతిభ పట్ల ఆయన సంత ృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలలో నిర్వహిస్తున్న పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం) రిజిస్టర్లు, అకాడమిక్ రికార్డులు, హాజరు పట్టికలు, ఇతర అవసరమైన అన్ని రకాల పాఠశాల రికార్డులను నిశితంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కూడా పరిశీలించి భోజనం నాణ్యత, శుభ్రత, నిర్వహణపై అధికారులను ప్రశ్నించారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. పాఠశాలలో విద్యా వాతావరణం మరింత మెరుగుపడేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని, ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి సూచించారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. ప్రభాకర్, సహోపాధ్యాయులు అలేఖ్య, మండల విద్యాధికారి శ్రీ రఘునందన్, డాటా ఆపరేటర్ బాలయ్య పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికులకు స్వీట్లు

## పంపిణి చేసిన మద్దెల దినేష్...



గోదావరిఖని టౌన్,**ఆకాంక్ష జనవరి 02:** నూతన సంవత్సరం సందర్భంగా 43వ (పాత 33వ) డివిజన్ లో పని చేస్తున్న సింగరేణి, మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య సిబ్బందికి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం స్వీట్ బాక్స్ లు పంపిణి చేసిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ... పారిశుద్ధ్య కార్మికులు డివిజన్ లోని ప్రజలు బాగుండాలని వారి వారి పని విభాగలలో పనిచేస్తు ముందుకు సంగతున్నారని పేర్కొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో విద్య, వైద్యానికి అగ్ర ప్రాధాన్యత...

మహిళా సంక్షేమం,ఆర్థిక బలోపేతానికి కొత్త ప్రణాళికలు...

యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయ్... అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు...

ఏడాది పాలనపై మీడియా మీట్‌లో వివరించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్..




నాగర్ కర్నూల్ టౌన్, **ఆకాంక్ష జనవరి 02:** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో మీడియా మీట్ విద్య,వైద్య రంగాలకు అగ్ర ప్రాధాన్యత: జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా విద్య, వైద్య రంగాలకు అగ్ర ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా మీట్‌లో గత ఏడాది పాలనలో చేపట్టిన కార్యక్రమాలు, రానున్న కాలంలో అమలు చేయనున్న అభివృద్ధి ప్రణాళికలను ఆయన వివరించారు. జిల్లాలోని ప్రతి పౌరుడికి మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.విద్యాభివృద్ధి దిశగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని పేర్కొన్న కలెక్టర్, పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించేలా విద్యా శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. పాఠశాలల పనితీరు, బోధన నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించామని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు.వైద్య రంగంలో చెంచు, గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ సేవలు విస్తరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఏడాదిన్నర కాలంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్వయంగా సందర్శించి పరిస్థితులను సమీక్షించామని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుతున్నామని, టీబీ నిర్మూలన లక్ష్యంగా విస్తృత స్థాయి స్క్రీనింగ్ కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల పని తీరును మరింత మెరుగు పరిచే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా సంక్షేమం, ఆర్థిక బలోపేతం కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, మన్ననూర్, సోమశిల పర్యాటక ప్రాంతాల్లో మహిళల కోసం క్యాంటీన్ల ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కల్వకుర్తి, మన్ననూరులో పెట్రోల్ బంకుల ఏర్పాటు, సింగోటంలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టు, విద్యార్థులకు దుస్తుల పంపిణీ వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. ఇందిర సౌరగిరి జలవికాసం పథకం ద్వారా హార్టికల్చర్ తోటల అభివృద్ధికి ప్రోత్సాహం ఇస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించి జిల్లాలో సుమారు 8 వేల %=ాఖీ=% భూముల్లో 2 వేల ఎకరాల్లో అవకాడో, దానిమ్మ వంటి పండ్ల తోటల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో 4 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, మండలాల వారీగా యూరియా నిల్వల వివరాలను ప్రతిరోజూ వెల్లడిస్తామని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అక్రమాలకు పాల్పడే దుకాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పాలన, ఎన్నికల అంశాలపై స్పందించిన కలెక్టర్, ఇటీవల ఎన్నికైన సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. భూభారతి స్పెషల్ డ్రైవ్ జిల్లాలో కొనసాగుతోందని, మూడు వేలకుపైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రతిరోజూ ఒక మండలం చొప్పున ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోందని, ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ఈ నెల 8వ తేదీ వరకు అవకాశం ఉందని ప్రజలకు సూచించారు.

## నిస్వార్థ సేవలకు నీరాజనం..

# లక్ష్మీదేవి అవార్డుల ప్రదానం...




హైదరాబాద్ **ఆకాంక్ష జనవరి 02:** నూతన ఆంగ్ల నామ సంవత్స రాన్ని పురస్కరించుకుని మాతృదేవోభవ సత్సంగ్ సంఘమిత్ర అసోసియేషన్ సయుక్త ఆధ్వర్యంలో వివిధరంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి అవార్డుల ప్రదానం వైభవంగా జరిగిందిఅబిడ్స్ లోని సూర్యలోక్ కాంప్లెక్స్ లో మాజీ మంత్రి ,మాజీ సిడబ్ల్యుసి సభ్యురాలు లక్ష్మీ దేవి గారి పేరుతో జరిగిన అవార్డు ప్రదాన కార్యక్రమంలో మాతృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేబీ శ్రీధర్ ముఖ్యఅతిథిగా ఆదిలీల ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆదినారాయణ ,కాంగ్రెస్ అధికార ప్రతినిధి సామాజిక సేవా కార్యకర్త రమేష్ వీరబోమ్మన , ఆర్ పి ఐ నాయకులు పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత బాలకృష? దయానిధి , ప్రముఖ టివి జర్నలిస్ట్ అరుణ రవికుమార్ రఘు అరికపూడి విశిష' అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరుణ రవికుమార్, జి సునీతారెడ్డి,రామసుబ్రమణ్యం, సత్యదీప్తి, డాక్టర్ వడలి శ్రీనివాస్, లత , కనకవర్దిని, నివేదిత, డాక్టర్ కామేశ్వరి,ఉమా కాత్యాయిని, కుమారి అవార్డులు స్వీకరించారు.కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన లక్ష్మీదేవి గారి కుమారుడు శ్రీధర్ గారు మాట్లాడుతూ లక్ష్మీదేవి మంత్రిగా నాయకురాలుగా ఆమె చేసిన సేవలను కొనియాడారు డాక్టర్ శివలెంక ఉదయలక్ష్మి సంస్థ ఆశయాలు వివరించారు. డాక్టర్ అంజనిరెడ్డి, విశ్వాప్రగసత్యనరాయణ మూర్తి, రాజ రాజేశ్వరి మా రెళ్ళ సమన్వయ కర్తలుగా వ్యవిహరించారు

## 107 మంది విద్యార్థులతో స్కూల్ బస్సు కాలువలో బోల్తా...




ఖమ్మం, **ఆకాంక్ష జనవరి 02:** మ్మం జిల్లా పెనుబల్లి మండలం గణేష్ పాడు గ్రామ శివారులో ఘోర సంఘటన చోటు చేసుకుంది. వేంసూరు మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన శ్రీ వివేకానంద పాఠశాల స్కూల్ బస్సు 107 మంది విద్యార్థులతో ప్రయాణిస్తున్న సమయంలో కాలువలో బోల్తా పడింది.ఈ ప్రమాదంలో 20 మంది విద్యార్థులు గాయపడి, స్థానిక ఆసుపత్రికి తరలించారు. విద్యార్థుల ఆరోపణల ప్రకారం, బస్సు డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు తెలిపారు.అయితే కాలువలో నీళ్లు లేకపోవడం కూడా పెద్ద ప్రమాదం తప్పించిందని అధికారులు తెలిపారు.పోలీసుల అంచనాల ప్రకారం, బస్సు పరిమితికి మించి విద్యార్థులతో ప్రయాణించటమే అదుపు తప్పడానికి ప్రధాన కారణమని భావిస్తున్నారు. పోలీసులు ఘటన స్థలంలో తనిఖీలు కొనసాగిస్తూ, డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. ప్రాంతీయులు మరియు విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నాయి. అధికారులు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అన్ని స్కూల్ బస్సుల భద్రతా ప్రమాణాలను

## రోడ్డు భద్రత వారోత్సవ భాగం లో

# ఆర్ టీ సి డ్రైవర్లకు అవగాహనా కార్యక్రమం..




హైదరాబాద్,**ఆకాంక్ష జనవరి 02:** రోడ్డు భద్రత వారోత్స వం భాగం లో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు ఏ సి పి ఆదేశాల తో బర్కతపురఆర్ టీ సి డిపో లో మేనేజర్ మంజులతో కలిసి డ్రైవర్ లకు రోడ్డు భద్రత పై ముఖ్య సూచనలు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఎస్ ఐ లు శ్రీకాంత్ ఆర్ ఎస్ ఐ తో పాటు రాకేష్ లు పాల్గొని డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు.ముఖ్యంగా రోడ్డు పై కనురెప్పపాటున జరిగే ప్రమాదలను దృష్టిలో పెట్టుకుని, ప్రయాణికులను, కుటుంబ సభ్యులను అందరి గురించి ఆలోచించాలని కాగా బస్సు నడిపించే టప్పుడు సెల్ ఫోన్లో మాట్లాడవద్దని అన్నారు. అనంతరం డి ఏం మాట్లాడుతూ సంస్థ మనుగడ కోసం నిరంతరం శ్రామిస్తున్న కార్మికులు మీకుటుంబాలను, ప్రయాణికులభద్రతే మనకు ముఖ్యం అని అన్నారు. ఈ సదస్సు లో అధికారులు విజయ లక్ష్మి తో పాటు పలువూరు డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామికులు పాల్గొన్నారు.

## ప్రధాన ప్రతిపక్షానికి అవకాశం

# ఇవ్వకపోతే సభకు ఎందుకు రావాలి..?

సభాపతి వైఖరికి నిరసనగా సమావేశాల బహిష్కరణ...

ఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు...



హైదరాబాద్,**ఆకాంక్ష జనవరి 02:** సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు, సభాపతి వైఖరికి నిరసనగా సమావేశాల బహిష్కరణకు నిర?యం తీసుకున్నామని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి బయటకు వచ్చామని అన్నారు. ఈ సందరరేగా గన్ పార్కు వద్ద హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా తిలోదకాలు ఇచ్చారని, బిఎసిలో నిర?యాలు ఒకటైతే.. సభలో పెట్టింది మరొకటి అని తెలియజేశారు. ముఖ్యమంత్రి సభను బూతుల మయం చేశారని, సిఎం వ్యాఖ్యలపై నిరసనకు ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకపోతే సభకు ఎందుకు రావాలి? అని.. ముఖ్యమంత్రిని విమర్శించవద్దని స్పీకర్ ఎలా అంటారు? అని ప్రశ్నించారు. మూసీ కంటే ముందు సిఎం నోరు ప్రక్షాళన చేయాలని, అసెంబ్లీని సిఎం గాంధీభవన్, సిఎల్పి భేటీలా మారుస్తున్నారని మండిపడ్డారు. తాము ప్రశ్నిస్తే సిఎం అడ్డుగోలుగా మాట్లాడుతున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. సిఎం మాట్లాడిన అనంతరం మాట్లాడే అవకాశం ఇవ్వట్లేదని బిఆర్ఎస్ వాకౌట్ చేశారు. బిఆర్ఎస్ నిరసన గన్ పార్కు వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బైఠాయించారు. సభాపతి పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ సభ్యులు నినాదాలు, అసెంబ్లీ నుంచి గన్ పార్క్ వద్దకు వెళ్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన చేశారు. బిల్లులపై చర్చకు దూరంగా ఉండాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నిర?యం తీసుకున్నారు.

## తెలంగాణ డిజిపి ఎదుట లొంగిపోయిన

# మావోయిస్టు అగ్రనేత బర్సే దేవా..



హైదరాబాద్ **ఆకాంక్ష జనవరి 02:** మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోవడం గత కొంతకాలంగా జరుగుతున్న విషయం తెలిసిందే. కేంద్రం చేపట్టిన ఆపరేషన్లలో పలువు మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో చనిపోవడం.. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరుగుతోంది. తాజాగా మావోయిస్టు అగ్రనేత బర్సే దేవా తెలంగాణ డిజిపి ఎదుట లొంగిపోయారు. మరో 15 మంది మావోయిస్టులతో కలిసి బర్సే దేవా లొంగిపోయారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా బర్సే బాధ్యతలు నిర్వర్తించారు. హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీలో బర్సే కీలకంగా ఉన్నారు. మావోయిస్టు పార్టీ సాయుధ బలగాల వ్యవహారాలను చూస్తున్నారు. కాగా, హిడ్మా, బర్సే దేవా ఛత్తీస్‌గఢ్‌లో ఒకే గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. మావోయిస్టులకు ఆయుధాల సరఫరాలో దేవా కీలక పాత్ర పోషించారు. ఎన్ని తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు నుంచి బర్సే దేవా బృందాన్ని పోలీసులు తీసుకువచ్చారు. బర్సే లొంగుబాటు వివరాలను డిజిపి శివధర్ రెడ్డి శనివారం మీడియాకు వెల్లడించనున్నారు.

## తెలుగు రాష్ట్రాల నదీ జలాల

# వివాదాల పరిష్కారానికి కేంద్ర కమిటీ...

న్యూఢిల్లీ,**ఆకాంక్ష జనవరి 02:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నెలకొన్న నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర జల్ శక్తి శాఖ కమిటీని నోటిఫై చేసింది. ఈ కమిటీకి కేంద్ర జల సంఘం ఛైర్మన్ నేతృత్వం వహించనున్నారు. కమిటీలో సభ్యులుగా తెలంగాణ, ఎపి నీటి పారుదలశాఖ ఉన్నతాధికారులు ఉండనున్నారు. కృషా?, గోదావరి బోర్డుల ఛైర్మన్లకు కమిటీలో సభ్యులుగా స్థానం కల్పించారు. ఎన్‌డబ్ల్యూడిఎ చీఫ్ ఇంజినీర్, సిడబ్ల్యూసి చీఫ్ ఇంజనీర్ కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు.

# వివాహితతో మాట్లాడడని యువకుడి హత్య...

జైపూర్, **ఆకాంక్ష జనవరి 02:** ఒక యువకుడు వివాహితతో ఫోన్‌లో మాట్లాడిన కారణంగా, ఆమె సోదరులు ఆగ్రహంలో మత్తులోనుంచి తీసుకుని దారుణంగా కొట్టి హత్య చేశారు. ఈ ఘోర ఘటన రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ జిల్లాలోని హనుమాన్‌గఢ్ పరిధిలో చోటుచేసుకుంది.హనుమాన్‌గఢ్‌కు చెందిన 22 ఏళ్ల పలారామ్ అనే యువకుడు వివాహితతో ఫోన్‌లో మాట్లాడుతుండగా, ఆమె సోదరులు ఈ విషయం తెలుసుకున్నారు. దీంతో మద్యం మత్తులోనూ, వారి కోపంతో, డిసెంబర్ 31 రాత్రి న్యూఇయర్ పార్టీ పేరుతో పలారామ్‌ను ముగ్గురు సోదరులు మరియు వారి స్నేహితులు కలిసి బయటకు తీసుకున్నారు.ఆ యువకుడితో పైపులు, చేతి పంటలు ఉపయోగించి దారుణంగా కొట్టారు. గాయాల తీవ్రత కారణంగా అతడి పరిస్థితి విషమించగా, ఆసుపత్రికి తరలించడానికి ప్రయత్నించినప్పటికీ మార్గమధ్యలో అతడు మృతి చెందాడు. ఘటన అనంతరం, అతడి మృతదేహాన్ని హైవే పక్కన పార్క్ చేసిన కారులో వదిలేసి నిందితులు పారిపోయారు. గురువారం ఉదయం ఆ మృతదేహాన్ని పక్కన గమనించిన ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గుర్తించి, ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు.సీసీటీవీ ఫుటేజ్ మరియు ఇతర ఆధారాల ద్వారా నిందితులను గుర్తించిన పోలీసులు, మహిళ ముగ్గురు సోదరులను అరెస్ట్ చేసి ప్రశ్నిస్తున్నారు. పోలీసులు సంఘటనపై పూర్తిగా దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## కవిత ఏ పార్టీలో ఉందో

# స్పష్టం చేయాలి: మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,**ఆకాంక్ష జనవరి 02:** మాజీ సిఎం కెసిఆర్ వదిలిన బాణం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. కవిత కన్ఫ్యూజన్ లో ఉండి ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తుందని అన్నారు. కవిత వ్యాఖ్యలకు కోమటిరెడ్డి కౌంటర్ ఇచ్చారు. కవిత ఏ పార్టీలో ఉందో స్పష్టం చేయాలని, తన తండ్రి మీద సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందింన కవిత.. మాజీ మంత్రి హరీష్ రావు మీద చేసిన వ్యాఖ్యలపై ఎందుకు స్పందించలేదని కోమటిరెడ్డి ప్రశ్నించారు.

## వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయం లో అఖండ భజన...

టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జయా గుణ చైతన్య రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు



సంగారెడ్డి,**ఆకాంక్ష జనవరి 02:** సంగారెడ్డి పట్టణం లోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో నూతన సంవత్సరం సందర్భంగా అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు. వాసవి ఆలయ కమిటీ చైర్మెన్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమం లో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జయా గుణ చైతన్య రెడ్డి దంపతుల తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లో. నిర్మల జగ్గారెడ్డి, గుణ చైతన్య రెడ్డి లను సత్కరించారు. కరణ్ గజేంద్ర స్వామి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన భజన కార్యక్రమం భక్తులను అలరించింది. వాసవి మాతా ఆలయానికి భూమిని ఇచ్చిన దాతలతో వివరాలతో కూడిన శిలాఫలకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. దాతలను సత్కరించారు.

## రామస్వామి క్యాంప్ గ్రామంలో ఉచిత

# ఫ్యామిలీ హెల్త్ కార్డ్ కార్యక్రమం విజయవంతం...



నిజామాబాద్**ఆకాంక్ష జనవరి 02:** రామస్వామి క్యాంప్ గ్రామంలో వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డ్ నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజల ఆరోగ్య భద్రత లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెల్నెస్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ బృందం గ్రామస్తులకు ఫ్యామిలీ హెల్త్ కార్డుల ప్రయోజనాలపై అవగాహన కల్పించి, మొత్తం 110 ఫ్యామిలీ హెల్త్ కార్డులను నమోదు చేశారు.ఈ కార్యక్రమం సుమన్, ప్రమోద్, సిద్దు మరియు ప్రభు చరణ్ పర్యవేక్షణలో సక్రమంగా జరిగింది. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వెల్నెస్ హాస్పిటల్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ స్థాయిలో ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహిస్తామని వెల్నెస్ హాస్పిటల్స్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పసుల పుష్ప మరియు ఉప సర్పంచ్ సైలూ తదితేరులు పాల్గొన్నారు.

# గ్రూపులు బువ్వ పెట్టవు...బీజేపీ అజేయమైన శక్తిగా ఎదగాలి..

నన్ను గెలిపించారు.. మీ గెలుపు కోసం నేను కూడా కష్టపడతాను..

నువ్వు లీడర్లను గౌరవిస్తేనే..నిన్ను కార్యకర్తలు గౌరవిస్తారన్నారు...

మున్సిపల్ ఎన్నికల సన్నాహాస సభలో ఎంపి ఈటల రాజేందర్...



మేడ్చల్,**ఆకాంక్ష జనవరి 02:** రాజకీయ నాయకుడికి గెలవడమే అంతిమ గీటురాయి సుపరిపాలన, ప్రజలు మెచ్చే పాలన అందించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని ఈటల రాజేందర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహాస సభలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ మన పరివార క్షేత్రాలు అనేక సమస్యల మీద కొట్లాడుతాయి. కానీ వాటిని పరిష్కరించే సత్తా అధికారంలోకి వస్తేనే ఉంటుంది. అనేక సంవత్సరాల స్వప్నం 370 ఆర్టికల్ రద్దు కేంద్రంలో ప్రభుత్వం ఉండటంవల్లనే సాధ్యమైంది. రామాలయం కోసం అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారు. వేల మంది జైల్లో మగ్గారు. చివరికి అది ఫుల్ ఫిల్ అయింది అంటే కేంద్రంలో మన ప్రభుత్వం ఉండటం వల్లనే.అధికారం రాకపోతే.. మనం గెలిచిన వారి ఇంటి ముందు కాపలాకాయాల్సిందే నన్నారు. మస్కా కొట్టి పని చేయించుకునే పరిస్థితి పోవాలంటే మనం గెలవాలి. దుర్మార్గన్ని ఆపగలిగే శక్తి అధికారానికే ఉంటుంది. నేను ఎంపీగా గెలిచానంటే అది మీ అందరి అండతోనే. నా 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో.. హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్క ఎంపీపీ కానీ.. ఒక్క జడ్పిటిసి కానీ.. ఒక మున్సిపల్ చైర్మన్ కానీ... నీటి సంఘాల చైర్మన్లు సింగిల్ విండో చైర్మన్లు ఏదీ ఓడిపోలేదు. వయసు, రాజకీయ జీవితం చిన్నదే అయినా.. తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా కొట్లాడాను.. ఒక 40 ఎలక్షన్స్ కు ఇంచార్జిగా పనిచేశాను. గెలవాలంటే మొట్టమొదటిగా.. మంచి అభ్యర్థిని ఎంపిక చేయండి అని పిలుపునిచ్చారు. సామాజిక వర్గాల సమీకరణ మర్చిపోవద్దు. వాతావరణ కల్పన జరగాలి. ఎదుటివారికి చెమటలు పట్టించాలి. గట్టి లీడర్లను పార్టీలో చేర్చుకోవాలి. భారతీయ జనతా పార్టీ 2 ఎంపీ సీట్లు గెలిస్తే అది ఒకటి గుజరాత్ నుంచి ఇంకోటి తెలంగాణ నుంచి.. ఇప్పుడు గుజరాత్ ఎక్కడ ఉంది తెలంగాణ ఎక్కడ ఉంది ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఒక పెద్ద మనిషి మమ్మల్ని హెచ్చరించారు. 27 ఏళ్ల తర్వాత కూడా గుజరాత్ లో మళ్లీ అధికారంలోకి వస్తే..45 ఏళ్ల తర్వాత కూడా తెలంగాణలో అధికారం వస్తుందో రాదో అనే సంశయంలో ఉన్నారు అని అన్నారు. పార్టీలో చేరిన లీడర్లను గౌరవించండి అక్కున చేర్చుకోండి కాకులు గద్దల లెక్క పొడవకండి. రాజకీయాల్లో విశాల హృదయంతో ఉండాలి, గొప్పగా ఆలోచించాలి. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. బీజేపీ నేతలు కూడా అలా ఆలోచన చేయాలన్నారు. పరిపక్వత పెరగాలి కలిసి పనిచేయాలి. స్థానికంగా గ్రూపులు మంచివి కావు. గ్రూపులు బువ్వ పెట్టవు. ఉన్న శక్తే తక్కువ ఇందులో గ్రూప్స్ అవసరమా ? తెలంగాణ ఉద్యమం కోసం కాళ్ళ మీద పడి నాయకులను కాపాడుకున్నాం. వేరే పార్టీ వారిని తెచ్చుకున్నాం, ఎన్నికల్లో గెలిపించుకున్నాం. మల్కాజిగిరి పార్లమెంట్ లో 1992 నుండి ఉంటున్న నన్ను నాన్ లోకల్ అని ప్రచారం చేస్తున్న వారిని పట్టించుకోవద్దు. 25 ఏళ్ల నుండి పార్టీని నమ్ముకునే పని చేసే నిజమైన కార్యకర్తకు పిల్లల ఫీజు కట్టే డబ్బులు కూడా ఉండవు. పార్టీ బలంగా ఉంటే గెలవడానికి పైసలు అక్కర్లేదు. కేవలం డబ్బుతోనే రాజకీయాలు నడవవన్నారు.. నేను పొత్తుల సద్దిని.మోడీ గారు ప్రధానమంత్రి అయితేనే దేశం సుభిక్షంగా ఉంటుందని దేశవ్యాప్తంగా ఒక వేవ్ వచ్చింది. ఈటల రాజేందర్ వల్ల కొంచెం ఎక్కువ ఓట్లు రావచ్చు కానీ గెలిచింది మాత్రం మోదీ గారి వల్లనే. ఆ వేవ్ ను మనకు అనుకూలంగా మార్చుకోవడం వల్లనే నాలుగు లక్షల మెజారిటీ వచ్చింది. గౌరవం పరస్పరంగా ఉండాలి. నువ్వు లీడర్లను గౌరవిస్తేనే.. నిన్ను కార్యకర్తలు గౌరవిస్తారన్నారు. బీజేపీ అజేయమైన శక్తిగా ఎదగాలి. నన్ను మీరు గెలిపించారు. మీ గెలుపులో ఉడత భక్తిగా సాయం చేస్తా.నా చేతులు దండం పెట్టడానికి అలవాటు పడ్డాయి. నాకు ప్రజలే దేవుళ్ళు. మీకోసం ఎన్ని సార్లయినా దండం పెడతా. మంచికి ఎప్పుడూ గొప్ప స్థానం ఉంటుంది. మన కొట్లాట వల్ల జి హెచ్ ఎం సి లో మన కార్పొరేటర్స్ కి 300 కోట్ల నిధులు వచ్చాయి. బీజేపీ లెటర్ ప్యాడ్ మీద లెటర్ పెడితే కోట్ల నిధులు వచ్చాయి. మోడీ గారు ఎప్పుడూ నేను ఇచ్చిన అనరు, నేను సేవకుడిని మాత్రమే.. ప్రజలే యజమానులు అని అంటారు. ఇక్కడున్న సంకుచిత వాదులు మాత్రం నేను ఇచ్చిన అంటారు. గెలుపే లక్ష్యంగా పనిచేయడం నుండి నేను మీకు అండగా ఉంటాను.జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ మాజీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి నందా రెడ్డి చంద్రారెడ్డి శోభమ్మ రామోజీ సురేష్ మోహన్ రెడ్డి సుధాకర్ లక్ష్మమ్మ శైలజ వెంకటరెడ్డి శ్రీనివాస్ పావని తదితరులు పాల్గొన్నారు



# రేవంత్ రెడ్డి ద్వంద్వ రాజకీయ వైఖరి...

## ముంబైలో రక్తపాతంగా ముగిసిన ప్రేమకథ...

### పెళ్లికి ఒప్పుకోవడం లేదని ప్రియుడి ప్రైవేట్ భాగాలపై కత్తిపోటు...

### ఏడేళ్ల ప్రేమ బంధానికి ప్రేమ, పెళ్లి, ప్రతీకారం

ముంబై, **ఆకాంక్ష జనవరి 02:** ముంబైలో న్యూఇయర్ సెలబ్రేషన్ పేరుతో ఇంటికి పిలిచిన ఓ మహిళ తన ప్రియుడి ప్రైవేట్ భాగాలను కత్తితో కోసిన దారుణ ఘటన మహారాష్ట్ర రాజధాని ముంబై నగరంలో చోటు చేసుకుంది. పెళ్లి విషయమై జరిగిన ఘర్షణ ఈ ఘోరానికి దారి తీసింది.ఈ ఘటన నగర వ్యాప్తంగా కలకలం రేపుతోంది.పోలీసుల కథనం ప్రకారం, 42 ఏళ్ల వ్యక్తి, 25 ఏళ్ల మహిళ మధ్య గత ఏడేళ్లుగా సన్నిహిత సంబంధం కొనసాగుతోంది. కొంత కాలంగా పెళ్లి చేసుకోవాలని మహిళ తన ప్రియుడిపై ఒత్తిడి తీసుకువస్తోంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకలు జరుపుకుందామని అతడిని తన ఇంటికి ఆహ్వానించింది. గురువారం తెల్లవారుజామున పెళ్లి విషయంపై ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ వాగ్వాదం క్రమంగా ఘర్షణకు దారి తీసింది. ఆగ్రహానికి లోనైన మహిళ ఇంట్లో ఉన్న కత్తితో ప్రియుడిపై దాడి చేసి అతడి ప్రైవేట్ భాగాన్ని కోసినట్లు పోలీసులు తెలిపారు.తీవ్ర రక్తస్రావంతో గాయపడిన ఆ వ్యక్తి ప్రాణభయంతో అక్కడి నుంచి తప్పించుకుని తన సోదరుడికి ఫోన్ చేశాడు.సోదరుడి సహాయంతో అతడిని సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ప్రియుడిపై దాడి చేసిన మహిళ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆమెను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు ఉన్నత పోలీస్ అధికారి తెలిపారు. న్యూఇయర్ వేడుకల వేళ జరిగిన ఈ అమానుష ఘటన నగరంలో తీవ్ర చర్చకు దారి తీసింది.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు...

### కలెక్టర్‌ను కలిసిన నియంత్రణ ప్రోగ్రాం అధికారి...




నాగర్ కర్నూల్,**ఆకాంక్ష జనవరి 02:** 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చేవెళ్లి నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఫిక్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ బొకే, శాలువాతో కలెక్టర్‌ను సత్కరించారు. ఈ సమావేశంలో నియంత్రణ ప్రోగ్రాం అధికారి బదావత్ సంతోష్‌తో పాటు ప్రోగ్రాం ఆర్గనైజర్ మినహాజ్, భవిష్యభారత్ మేనేజర్ సజ్జదలి పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో ప్రజారోగ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంపై పరస్పర అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిపారు.

## మెదక్ జిల్లా నాగ్సాన్పల్లి శివారులో కనుల పండుగగా ఏడుపాయల వన దుర్గ మాత పల్లకి సేవ...





మెదక్, **ఆకాంక్ష జనవరి 02:** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్పల్లి గ్రామ శివారులో స్వయంభూగా వెలిసిన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో పౌర్ణమి సందర్భంగా శుక్రవారం సాయంత్రం కనుల పండుగగా పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు శాస్త్రోక్తంగా జరిపి భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేపట్టారు. డప్పు చప్పుళ్ల నడుమ రాజగోపురం నుంచి ప్రారంభమైన అమ్మవారి ఊరేగింపు ఆలయ ప్రాంగణం చుట్టూ భక్తులను ఆకట్టుకునేలా సాగింది. పల్లకిపై కొలువైన వన దుర్గ మాత దర్శనం కోసం వివిధ గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు కుంకుమార్చనలు, దీపారాధనలు చేయగా, యువకులు సేవాకార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. భక్తుల నినాదాలు, భజనలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిశాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది, నాగ్సాన్పల్లి గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పల్లకి సేవను విజయవంతం చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా అవసరమైన ఏర్పాట్లు చేపట్టగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. అమ్మవారి కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

## ఇసుక తరలించడం అడ్డుకున్న గ్రామస్తులు...



నారాయణపేట, జనవరి 02(ఆకాంక్ష) : నారాయణపేట జిల్లా మరికల్ మండలం జిన్నారంలోని మన్యవాగు నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక తరలింపునకు శుక్రవారం తహసీల్దార్ రామకోటి ట్రాక్టర్లకు అనుమతులు ఇచ్చారు. ఇసుక తరలించేందుకు ట్రాక్టర్లు వెళ్లగా గ్రామస్తులు అడ్డుకున్నారు.ఇక్కడ నుండి ఇసుక తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటుతాయని గ్రామస్తులు ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు అనుమతిచ్చారని ఇసుకను తరలించేందుకు ప్రయత్నించగ అనుమతుల పత్రాన్ని గ్రామానికి చెందిన యువకుడు చించి వేశారు. దీంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ ఏర్పడింది. అనుమతుల పత్రాలను చించి వేసిన వ్యక్తిపై మరికల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇసుక రవాణా విషయమై తహసీల్దార్ రామకోటిని వివరణ కోరగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 10 ట్రిప్పులకు అనుమతి ఇచ్చామన్నారు. గ్రామస్తులు అడ్డుకోవడంతో శుక్రవారం ఇసుక రవాణాలను నిలిపివేసినట్లు తెలిపారు.



### ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

### బిజెపి మాజీ ఎమ్మెల్యే డా.ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మీడియా సమావేశం...

వరంగల్, **ఆకాంక్ష జనవరి 02:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ వైఖరి పూర్తిస్థాయిలో ద్వంద్వ వైఖరికి ప్రతీకగా మారిందని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. ఒకవైపు కేసీఆర్ గారు శాసనసభకు రావాలని, ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని పదేపదే కోరుతూనేడ మరోవైపు అదే కేసీఆర్‌పై దోపిడీ, అవినీతి, అక్రమాలు అంటూ తీవ్రమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారు. అవినీతిపరుడిగా ఆరోపిస్తున్న వ్యక్తి సలహాలు ముఖ్యమంత్రికి ఎందుకు కావాలి అన్న ప్రశ్నకు రేవంత్ రెడ్డి స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ దగ్గర నుంచి రేవంత్ రెడ్డికి కావాల్సిన సలహాలు - దోచుకోవడంలోనా? దాచుకోవడంలోనా? లేక తెలంగాణ ప్రజల హక్కులను పణంగా పెట్టే పాలనా విధానాల్లోనా? అసలు ఈ సలహాలు పరిపాలన కోసం కావాలా... లేక రాజకీయ లావాదేవీలు, లోపాయికార ఒప్పందాల కోసమా అన్న అనుమానం ప్రజల్లో బలంగా నాటుకుపోయిందని పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారం ఒక రాజకీయ నాటకమేనని, దాని వెనుక కాంగ్రెస్‌బీఆర్ఎస్ మధ్య లోపాయికార ఒప్పందం, అవగాహన దాగి ఉందన్న విషయం ఇప్పుడు ఒక్కొక్కటిగా ప్రజలకు అర్థమవుతోందని ప్రభాకర్ అన్నారు. పరిపాలన పేరుతో రాజకీయ లావాదేవీలు, రహస్య ఒప్పందాలే ప్రధాన అజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని విమర్శించారు.

#### అవినీతి కేసులపై ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం - కాంగ్రెస్-బీఆర్ఎస్ కుమ్మక్కుకు నిదర్శనం...

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి కేసులపై ప్రభుత్వ వైఖరి స్పష్టంగా అనుమానాలకు తావిస్తోందని ఎన్.వి.ఎస్.ఎస్. ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణను నీరుగార్చడం, ఫోన్ ట్యాపింగ్ కేసును కావాలని సాగదీయడం, ఫార్ములా ఈ-రేస్ అక్రమాలపై కాగ్, పీఏసీ నివేదికలు ఉన్నా ఒక్క చర్య కూడా తీసుకోకపోవడం.. ఇవన్నీ కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీల మధ్య ఉన్న అంతర్గత ఒప్పందానికి స్పష్టమైన నిదర్శనాలని నిలదీశారు. భూముల అమ్మకాల విషయంలోనూ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే విధానంతో వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అప్పనంగా అమ్ముకుంటున్నాయి. ఈ రెండు పార్టీల వ్యవహారం 'నాకు నువ్వు-నీకు నేను' అన్నట్టుగా పిల్లలాటలా సాగుతోందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేస్ కేసుల్లో విచారణ తుది దశకు చేరుకున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క అరెస్టు కూడా జరగకపోవడం వెనుక అసలు కారణం ఏమిటో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి. రాష్ట్ర ఖజానాను దోచుకున్న వారిని చట్టపరంగా శిక్షించలేకపోయిందో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు.గతంలో కాంగ్రెస్ పార్టీ శాసనభ్యులను బీఆర్ఎస్‌లో చేర్చుకోవడం, శాసనసభ-శాసనమండలిలో ఇతర పక్షాలను విలీనం చేసుకోవడం వంటి రాజకీయ అడ్డదారులు ఎంచుకున్న చరిత్ర అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్‌తో 'నాకు నువ్వు - నీకు నేను' అన్నట్లుగా వ్యవహరిస్తూ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని ఎన్.వి.ఎస్.ఎస్. రేవంత్ సర్కారుకు చురకలంటించారు. ప్రజాస్వామ్య విలువలు, ప్రజాసేవ అనే మాటలు పక్కన పెట్టి, అధికారం-దోపిడీనే లక్ష్యంగా చేసుకొని కాలం వెల్లదీస్తోంది.

#### పంచాయతీ ఎన్నికల గొప్పలు - గ్రామాభివృద్ధి మాత్రం శూన్యం...

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇద్దరూ 'మావాళ్లే గెలిచారు' అంటూ గొప్పలు చెప్పుకోవడం చూస్తే, ఈ రెండు పార్టీల రాజకీయ నాటకాల తీరును ఎన్.వి.ఎస్.ఎస్. బట్టబయలు చేశారు కానీ వాస్తవం ఏమిటంటే-గ్రామాల అభివృద్ధికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీలేదు, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసినదీ శూన్యమే. గతంలో బీఆర్ఎస్‌కు గ్రామీణ ప్రాంతాల్లో పెద్దఎత్తున అధికారం ఇచ్చినా సర్పంచుల ధర్నాలు, ఆత్మహత్యలు, నిరసనలు తప్పలేదు. ఇప్పుడు కాంగ్రెస్‌కు అదే స్థాయిలో అధికారం అప్పగించినా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదన్నారు. అంటే గ్రామీణ తెలంగాణను అప్పటి బీఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు తీవ్రంగా నిర్లక్ష్యం చేశాయనేది రుజువైందని పేర్కొన్నారు. అధికారమే పరమావధిగా రెండు పార్టీలూ ప్రజల సమస్యలను పక్కన పెట్టి రాజకీయ ఆటలతో కాలం గడుపుతున్నాయన్నది గ్రామీణ తెలంగాణ ప్రజలకు ఇప్పుడు స్పష్టంగా అర్థమవుతోందన్నారు.

#### కేంద్ర నిధులే పంచాయతీలకు ప్రాణాధారం - రాష్ట్రం నుంచి దమ్మిడీ లేదు...

గ్రామీణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంనుంచి కనీస నిధులే లేకపోవడం దారుణమైన వాస్తవం. ఈరోజు పంచాయతీలు నిలబడగలుగుతున్నాయంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వచ్చే నిధుల వల్లేనని ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ తేల్చిచెప్పారు. కేంద్రం నుంచి నేరుగా వచ్చే నిధులే పంచాయతీలకు ప్రాణాధారంగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను పూర్తిగా విస్మరించడంతో ఒకవైపు గ్రామాల్లో మౌలిక వసతులు క్షీణిస్తుంటే, మరోవైపు భారీ ప్రాజెక్టుల పేరుతో దోపిడీ రాజకీయాలు కొనసాగుతున్నాయని ఆయన మండిపడ్డారు.

#### కాళేశ్వరం తర్వాత పాలమూరు - అదే కథ, అదే దోపిడీ...

గతంలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో స్థల మార్పిడి, అంచనాల పెంపు, వేల కోట్ల కమీషన్ల ఆరోపణలు ఎలా వచ్చాయోడ ఇప్పుడు పాలమూరు ఎత్తిపోతల పథకంలో కూడా అదే కథ, అదే దోపిడీ కనిపిస్తోందని ప్రభాకర్ మండిపడ్డారు. పార్టీ మారినా, ప్రభుత్వం మారినా విధానం మాత్రం మారలేదు. ఈ మొత్తం రాజకీయ నాటకానికి కనిపించని దారాలు లాగుతున్నది రాహుల్ గాంధీయే. కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలను అనుసంధానం చేస్తున్నది రాహుల్ గాంధీయే. కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీల మధ్య ఉన్న అంతర్గత బంధం, అనుబంధం రోజురోజుకీ బహిర్గతమవుతోందని నిగ్గుతేల్చారు.

#### ప్రభుత్వ ఆస్తులు కరిగిపోతేడ మంత్రుల ఆస్తులు పెరుగుతున్నాయి...

మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్తులు క్రమంగా కరిగిపోతుంటేడ అధికారంలో ఉన్న మంత్రుల వ్యక్తిగత ఆస్తులు మాత్రం రోజురోజుకీ విపరీతంగా పెరుగుతున్నాయి. ప్రభుత్వ భూములు అమ్మడం, ప్రజా ఆస్తులను తాకట్టు పెట్టడం, అదే సమయంలో వ్యక్తిగత సంపదను పెంచుకోవడం... ఇదే ఈ కాంగ్రెస్ ప్రభుత్వ అసలు విధానమని ఎన్.వి.ఎస్.ఎస్. నిప్పులు చెరిగారు.

#### కాంగ్రెస్ అంటేనే కమీషన్లు, కరప్షన్, కాంట్రాక్టులు...

పాలన పేరుతో ప్రజలను మభ్యపెట్టి, ఆస్తుల దోపిడీనే అజెండాగా ముందుకు వెళ్లడం కాంగ్రెస్ రాజకీయాలకు కొత్తేమీ కాదని.... కాంగ్రెస్ అంటేనే కమీషన్లు, కరప్షన్, కాంట్రాక్టుల రాజకీయాలు అన్న చేదు నిజం ఈరోజు దేశవ్యాప్తంగా బహిర్గతమవుతోంది. అందుకే క్రమేణా ఒక్కో రాష్ట్రంలో ప్రజల తీర్పుతో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోతోంది. తెలంగాణ కూడా దీనికి మినహాయింపు కాదన్నది కాంగ్రెస్ పాలన మొదలైన కొద్ది కాలంలోనే స్పష్టమైందని ప్రభాకర్ తెలిపారు.తెలంగాణలో సాగుతున్న కాంగ్రెస్-బీఆర్ఎస్ కపటనాటకాన్ని, ప్రజల దృష్టిని మళ్లించే డైవర్షన్ రాజకీయాలను భారతీయ జనతా పార్టీ పూర్తిగా ప్రజాక్షేత్రంలో బట్టబయలు చేస్తుంది. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, అవినీతి పాలనను నిలదీస్తుంది. తెలంగాణ ప్రజలు గట్టిగా ఆలోచించి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజు దగ్గరల్లోనే ఉందని డా.ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ హెచ్చరించారు.

## ఉద్యోగులు ఆందోళన చెందవద్దు.. ఈపీఎఫ్‌వో కీలక వివరణ జారీ!

ఈ అసౌకర్యానికి ఈపీఎఫ్‌వో ??విచారం వ్యక్తం చేసింది. సభ్యుల సేవలను మరింత సజావుగా చేయడానికి సాంకేతిక మెరుగుదలలు చేస్తున్నట్లు తెలిపింది. క్లెయిమ్ దాఖలు, ఖాతా యాక్సెస్ వంటి లక్షణాలకు అప్‌గ్రేడ్‌లు కూడా ఉన్నాయి. %జ్రూఖీూ% ఇటీవలే అనేక కొత్త ఫీచర్లను.. సిస్టమ్‌లో ప్రధాన అప్‌గ్రేడ్ జరుగుతున్నందున సెప్టెంబర్, అక్టోబర్ 2025కి సంబంధించిన పీఎఫ్ విరాళాల పాస్‌బుక్ ఎంట్రీలు కొన్ని రోజుల పాటు కనిపించకపోవచ్చు అని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ పేర్కొంది. అనేక మంది వినియోగదారులు తమ పాస్‌బుక్‌లలో విరాళాలు మిస్ అయ్యాయని ఫిర్యాదు చేసిన తర్వాత ?%?ఈ వివరణ జారీ చేసింది.

**లెడ్జర్ అప్‌గ్రేడ్ కారణంగా ఆలస్యం:**

ఈపీఎఫ్ఓ తన ఎలక్ట్రానిక్ చలాన్-కమ్-రిటర్న్ లెడ్జర్ పోస్టింగ్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేస్తున్నట్లు పేర్కొంది. ఈ కారణంగా ఈ రెండు నెలల పాస్‌బుక్ ఎంట్రీలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు సంస్థ తెలిపింది. అప్‌డేట్ రెండు రోజుల్లో పూర్తవుతుందని, ఎంట్రీలు స్వయంచాలకంగా అందరికి కనిపిస్తాయని సంస్థ పేర్కొంది. ఉద్యోగులు ఏ మాత్రం ఆందోళన చెందవద్దని సూచించింది. ఇప్పటికే కొందరికి ఎంట్రీలు కనిపించినా.. కనిపించని వారు టెన్షన్ పడవద్దని, వారికి కూడా రెండు రోజుల్లోనే కనిపిస్తాయని ఈపీఎఫ్ఓ తెలిపింది. ఈ అసౌకర్యానికి ఈపీఎఫ్‌వో ??విచారం వ్యక్తం చేసింది. సభ్యుల సేవలను మరింత సజావుగా చేయడానికి సాంకేతిక మెరుగుదలలు చేస్తున్నట్లు తెలిపింది. క్లెయిమ్ దాఖలు, ఖాతా యాక్సెస్ వంటి లక్షణాలకు అప్‌గ్రేడ్‌లు కూడా ఉన్నాయి.

**కొత్త ఫీచర్లు:**

ఇటీవలే అనేక కొత్త ఫీచర్లను ప్రవేశపెట్టింది. ఇవి వినియోగదారులకు ఎంతో సహాయపడతాయి.

**డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్:** ఇప్పుడు పెన్షనర్లు తమ ఇళ్ల నుండే ముఖ ధృవీకరణ ద్వారా తమ జీవిత ధృవీకరణ పత్రాన్ని సమర్పించవచ్చు.




**ఆన్‌లైన్ ప్రొఫైల్ అప్‌డేట్:** సభ్యులు, యజమానులు యూనిఫైడ్ పోర్టల్‌లోని కొత్త ఫీచర్ ద్వారా ఆన్‌లైన్ ప్రొఫైల్ అప్‌డేట్ అభ్యర్థనలను దాఖలు చేయవచ్చు.

**పాస్‌బుక్ లైట్:** పాస్‌బుక్ లైట్ అనేది అదనపు వెబ్‌సైట్‌ను సందర్శించాల్సిన అవసరం లేకుండానే సహకారాలు, ఉపసంహరణలు, బ్యాలెన్స్‌ల సారాంశాన్ని అందించే ఒక సాధారణ వీక్షణ.

పాస్‌బుక్ అప్‌డేట్ అయిన తర్వాత ఎలా తనిఖీ చేయాలి?

సభ్యుల ఈ- సర్వీస్ పోర్టల్‌ను సందర్శించండి.

పాస్‌వర్డ్, ఓటీపీతో లాగిన్ అవ్వండి.

డాష్‌బోర్డ్‌లో 'పాస్‌బుక్ లైట్' ఎంచుకోండి.

మీ సహకారాలు, బ్యాలెన్స్‌ను వీక్షించండి లేదా డౌన్‌లోడ్ చేసుకోండి.

సెప్టెంబర్-అక్టోబర్ ఎంట్రీలు ఎప్పుడు కనిపిస్తాయి?

లెడ్జర్ అప్‌గ్రేడ్ పూర్తయిన తర్వాత సెప్టెంబర్, అక్టోబర్ 2025 కి సంబంధించిన అన్ని ఎంట్రీలు పాస్‌బుక్‌లో స్వయంచాలకంగా అప్‌డేట్ అవుతాయి. ఖాతాదారులు తమ పీఎఫ్ బ్యాలెన్స్‌ను ఖచ్చితంగా తనిఖీ చేయవచ్చు.

## 2026లో బ్యాంకుల పని దినాలు వారానికి 5 రోజులేనా?

ప్రతి శనివారం, ఆదివారం బ్యాంకులను మూసివేయాలని బ్యాంక్ అసోసియేషన్ సూచించింది. దీని వలన ఉద్యోగులు సోమవారం నుండి శుక్రవారం వరకు పని చేయాల్సి వస్తుంది. అయితే, స్థిరమైన వారపు పనివేళలను నిర్వహించడానికి, ఉద్యోగులు వారంలోని ఐదు.. బ్యాంకు పనిదినానికి వారానికి 5 రోజులు ఉండాలని గత కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి బ్యాంకు సంఘాలు. అయితే ఈ విధానం 2026 సంవత్సరంలో అమలు అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈ ప్రతిపాదన ఇప్పుడు అధికారికంగా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (%×దీూ%) అన్ని శనివారాలను బ్యాంకు సెలవు దినాలుగా ప్రకటించాలని ప్రతిపాదనను సమర్పించిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ జూలై 28, 2025న లోక్‌సభకు తెలియజేసింది. దీని ఫలితంగా బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజులు పనిచేయడం జరుగుతుంది. బ్యాంకులు సోమవారం నుండి శుక్రవారం వరకు తెరిచి ఉంటాయి. అన్ని శనివారాలు, ఆదివారాల్లో మూసి ఉంటాయి. ఇది అమలు అయితే బ్యాంకు సిబ్బంది వారానికి ఐదు రోజులు మాత్రమే పని చేయాల్సి ఉంటుంది. దీనిపై ఎంతో కాలంగా డిమాండ్ చేస్తుండగా, వచ్చే ఏడాది అమలులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని బ్యాంకింగ్ సిబ్బంది చెబుతున్నారు.

**5 రోజుల బ్యాంకింగ్ వారపు ప్రతిపాదన ఏమిటి?**



ప్రతి శనివారం, ఆదివారం బ్యాంకులను మూసివేయాలని బ్యాంక్ అసోసియేషన్ సూచించింది. దీని వలన ఉద్యోగులు సోమవారం నుండి శుక్రవారం వరకు పని చేయాల్సి వస్తుంది. అయితే, స్థిరమైన వారపు పనివేళలను నిర్వహించడానికి, ఉద్యోగులు వారంలోని ఐదు రోజులూ దాదాపు 40 నిమిషాలు ఎక్కువగా పని చేయవచ్చు. ఇది కస్టమర్ సేవపై ప్రభావం చూపదని యూనియన్ చెబుతోంది. ఇది ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంచుతుందని, పని నాణ్యతను మెరుగుపరుస్తుందని, బ్యాంకింగ్ రంగంలో నాణ్యత మెరుగుపడుతుందని %ూ×దీూజ% విశ్వసిస్తోంది.

**ఇంతకీ ఏం జరిగింది?**

ఈ ఏడాది మార్చిలో ఐబిఎ, ప్రధాన బ్యాంకు సంఘాలు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ ఒక ఉమ్మడి నోట్‌పై సంతకం చేయడంతో ఐదు రోజుల పని దినం కోసం డిమాండ్ ఊపందుకుంది. జూలై 2025లో ఈ ప్రతిపాదన ఇంకా పరిశీలనలో ఉందని ఆర్థిక మంత్రిత్వ శాఖ పార్లమెంటుకు తెలియజేసింది. 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రతిపాదన అమలు అయ్యే అవకాశం లేదని మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 2025లో సూచించింది. ఈ మార్పుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్‌బిఐ రెండింటి నుండి ఆమోదం అవసరం, ఇంకా ఎవరూ తుది ఆమోదం ఇవ్వలేదు.

**ప్రస్తుతం బ్యాంకింగ్ వ్యవస్థ ఎలా ఉంది?**

నేడు బ్యాంకులు ఆగస్టు 2015లో అమలు చేయబడిన నిబంధనల ప్రకారం పనిచేస్తున్నాయి. ఈ నిబంధనల ప్రకారం, ప్రతి నెల రెండవ, నాల్గవ శనివారాల్లో బ్యాంకులు మూసి ఉంటున్నాయి. ఇతర శనివారాల్లో, బ్యాంకులు తెరిచి ఉంటాయి.

**సిబ్బంది కొరత వల్లే ఆలస్యమైందా?**

ఈ ప్రతిపాదన ఆగిపోవడానికి సిబ్బంది కొరత కారణం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాంగ్రెస్ ఎంపీ కె.సి. వేణుగోపాల్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 96% ఉద్యోగాలు భర్తీ అయ్యాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. మిగిలిన ఖాళీలు సాధారణ పదవీ విరమణ, ఇతర క్రమరహిత కారణాల వల్ల ఉన్నాయి. అయితే, వీటిని ప్రతిపాదనకు అడ్డంకిగా పరిగణించరని తెలిపింది.

**5 రోజుల బ్యాంకింగ్ వారం ఎప్పుడు ప్రారంభమవుతుంది?**

ఈ ప్రతిపాదనను అమలు చేయడానికి ఇంకా ఎటువంటి గడువును నిర్ణయించలేదు. ఈ ప్రతిపాదన ప్రభుత్వం, ఆర్బీఐ రెండింటి సమీక్షలో ఉంది.

# పాదాలను గోరువెచ్చని ఉప్పు నీటిలో ఉంచితే ఈ వ్యాధులు నయం.!



గోరువెచ్చని నీటిలో పాదాలను ఉంచడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆ ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం... పాదాలను గోరువెచ్చని ఉప్పు నీటిలో ఉంచితే ఈ వ్యాధులు నయం.! గోరువెచ్చని నీటిలో పాదాలను ఉంచడం వల్ల పాదాల నొప్పి నుండి ఉపశమనం లభిస్తుందని మన పెద్దలు అంటుంటారు. అయితే, ఇలా చేయడం వల్ల శరీరానికి విశ్రాంతి లభించడమే కాకుండా, రోజంతా అలసట నుండి కూడా ఉపశమనం లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గోరువెచ్చని నీటిలో పాదాలను ఉంచడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.. నిపుణుల ప్రకారం.. పాదాలను గోరువెచ్చని నీటిలో ఉంచడం వల్ల శరీర ఉష్ణోగ్రత కొద్దిగా పెరుగుతుంది, ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది, గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఇది కాళ్ళలోని సిరల్లో ఉద్రిక్తత, నొప్పిని తగ్గిస్తుంది. ఎక్కువసేపు నిలబడి పని చేసే వారికి ఇది చికిత్స లాగా పనిచేస్తుందని, ఆర్థరైటిస్‌తో బాధపడేవారికి ప్రత్యేకంగా సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఉప్పు కలపడం వల్ల గోరువెచ్చని నీటి ప్రభావం పెరుగుతుంది. ఉప్పులోని మెగ్నీషియం, ఇతర ఖనిజాలు చర్మాన్ని ఉపశమనం చేస్తాయి. శరీరం నుండి హానికరమైన రసాయనాలు, వ్యర్థాలను తొలగిస్తాయి. ముఖ్యంగా పాదాలు దుర్వాసన లేదా వాపుగా ఉంటే, ఉప్పు నీరు దీనిని తగ్గించడంలో సహాయపడుతుంది. జ్వరంతో బాధపడేవారు కూడా ఇలా చేయడం జ్వరం నుండి ఉపశమనం పొందుతారని నిపుణులు అంటున్నారు. బాగా నిద్రపోతారు నిద్రలేమితో బాధపడేవారు పడుకునే 90 నిమిషాల ముందు పాదాలను గోరువెచ్చని నీటిలో ఉంచడం వల్ల శరీరం చల్లబడుతుంది. చర్మం వెచ్చగా ఉంటుంది. గోరువెచ్చని నీటిలో పాదాలను ఉంచడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. మెదడులో రక్త ప్రసరణ మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా పాదాలను గోరువెచ్చని నీటిలో ఉంచడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని సూచిస్తున్నారు. ఇందులోని సమాచారం ఆరోగ్య నిపుణుల ఆధారంగా మీకు అందించడం జరుగుతుంది. కేవలం మీ అవగాహన కోసమే.. ఆంధ్రజ్యోతి దీనిని ధృవీకరించలేదు

# డయాబెటిస్ పేషంట్స్ ప్రతిరోజూ ఈ 3 పనులు చేయాలి..



ఆయుర్వేదం ప్రకారం .. ఆహారం, ఔషధం, జీవనశైలి.. డయాబెటిస్‌ను కంట్రోల్ చేయడానికి సహాయపడతాయి. ఈ మూడు అంశాల ఆధారంగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చని నిపుణులు అంటున్నారు. ఆయుర్వేదం ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలను అందించడమే కాకుండా, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో కూడా వివరిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం .. ఆహారం, ఔషధం, జీవనశైలి.. డయాబెటిస్‌ను కంట్రోల్ చేయడానికి సహాయపడతాయి. ఈ మూడు అంశాల ఆధారంగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చని నిపుణులు అంటున్నారు. ఏం తినాలి? బార్లీ, గోధుమ, బ్రౌన్ రైస్, మిల్లెట్, జొన్న వంటి తృణధాన్యాలు, చిరు ధాన్యాలను మీ ఆహారంలో చేర్చుకోవడం ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఇవి నిరంతర శక్తిని అందిస్తాయని వారు అంటున్నారు. అదనంగా.. కాకరకాయ, వేప, తులసి, ఆమ్లా, మెంతులు, నల్ల మిరియాలు, అల్లం వంటి చేదు, ఘాటైన ఆహారాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడతాయని చెబుతారు. మూలికలుజి ఆయుర్వేదం మధుమేహాన్ని నియంత్రించడానికి అనేక మూలికలు, చికిత్సలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మెంతులు, వేప, పసుపు, ఉసిరి, గుమ్మడికాయ, దాల్చిన చెక్క వంటి మూలికలు రోగనిరోధక శక్తిని పెంచడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి సహాయపడతాయి. జీవనశైలిజి వ్యాయామం జీవనశైలిలో మార్పుల ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. యోగా, నడక, జాగింగ్, ఈత వంటి వ్యాయామాలు క్రమం తప్పకుండా చేయడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుందని, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. నిద్రజి నిద్ర లేకపోవడం వల్ల ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుందని, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుందని నిపుణులు అంటున్నారు. అందువల్ల, ప్రతిరోజూ కనీసం ఏడు నుండి ఎనిమిది గంటలు విశ్రాంతి తీసుకోవాలి సిఫార్సు చేస్తున్నారు. వీటికి దూరంగా ఉండండి తాజాగా వండిన, వేడి ఆహారాన్ని సమయానికి తినడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. కొవ్వు పదార్థాలు, వేయించిన ఆహారాలు, చల్లని ఆహారాలు, పాలు, పాల ఉత్పత్తులు, స్వీట్లు, బంగాళాదుంపలు, పప్పుధాన్యాలు, శుద్ధి చేసిన పిండితో తయారు చేసిన ఉత్పత్తులను తినకూడదని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇందులోని సమాచారం ఆరోగ్య నిపుణుల ఆధారంగా మీకు అందించడం జరుగుతుంది. కేవలం మీ అవగాహన కోసమే.. ఆంధ్రజ్యోతి దీనిని ధృవీకరించలేదు

# చలి కాలంలో ఆరోగ్యానికి రక్షణ కవచం.. "క్యారెట్ జ్యూస్"



చలి ప్రారంభమయ్యాక శరీర రక్షణ వ్యవస్థ కాస్త బలహీనపడుతుంది. జలుబు, దగ్గు, ఇన్‌ఫెక్షన్లు ఎక్కువయ్యే ఈ సమయంలో, మార్కెట్-లో సులభంగా లభించే క్యారెట్ ఆరోగ్యాన్ని కాపాడే సహజ ఔషధంగా నిలుస్తుంది. ముఖ్యంగా క్యారెట్ జ్యూస్, చలిలో శరీరానికి రక్షణ కవచంగా పనిచేస్తుంది. ప్రతి రోజూ ఒక గ్లాసు క్యారెట్ జ్యూస్ తీసుకుంటే శరీరానికి అందించాల్సిన విటమిన్లను, యాంటీఆక్సిడెంట్లలను పుష్కలంగా అందిస్తుంది. విటమిన్..కంటి ఆరోగ్యం మెరుగు చలిలో పొడి గాలుల వల్ల కళ్లలో చికాకు, నీరు కారడం, డ్రైనెస్ సమస్యలు రావడం సహజం. క్యారెట్‌లో ఉండే బీటా-కెరోటిన్, విటమిన్ కళ్లను రక్షించి, రాత్రిపూట చూపును మెరుగుపరుస్తుంది. ప్రతిరోజూ ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ తాగితే కంటి ఆరోగ్యం బాగుంటుందని వైద్యులు సూచిస్తున్నారు. రోగనిరోధక శక్తి పెంపు చలి కాలంలో ఎక్కువగా వైరల్ ఇన్ఫెక్షన్లు వస్తాయి. క్యారెట్ జ్యూస్‌లో ఉండే విటమిన్, యాంటీఆక్సిడెంట్లు, ఫైటోన్యూట్రియంట్లు శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీని వల్ల జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. చర్మానికి చలి ప్రభావం లేకుండా కాంతివంతం వింటర్‌లో చర్మం ఆరిపోయి పొడిబారడం సాధారణం. క్యారెట్ జ్యూస్‌లోని, విటమిన్-, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని లోపలినుంచి పోషించి గ్లో తీసుకొస్తాయి. కాలజన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని మొండిగా కాకుండా మృదువుగా ఉంచుతుంది. హృదయానికి మేలు.. క్యారెట్‌లో ఉన్న పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. చలిలో అధిక బీపీ సమస్యలు పెరుగుతాయి. క్రమం తప్పకుండా క్యారెట్ జ్యూస్ తాగితే హృదయానికి మంచిదని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. డిటాక్సిఫికేషన్‌కు ఉత్తమం చలి కాలంలో శరీరంలోని టాక్సిన్లు బయటికి వెళ్లే ప్రక్రియ నెమ్మదిస్తుంది. క్యారెట్‌లోని ఫైబర్ ం యాంటీఆక్సిడెంట్లు కాలేయాన్ని శుభ్రం చేసి శరీరాన్ని డిటాక్స్ చేస్తాయి.

# ఇంట్లోనే బీపీ, షుగర్ చెక్ చేసుకుంటున్నారా? – ఈ జాగ్రత్తలు పాటించాలట!

– బీపీ, షుగర్ రీడింగ్స్?లో తేడాలొస్తాయంటున్న నిపుణులు – చెక్? చేసుకోవడానికీ పద్ధతులుంటాయట





బీపీ, డయాబెటిస్ శరీరంలో నిశ్శబ్దంగా విధ్వంసం సృష్టిస్తాయి. ఒక్కసారి ఇవి నిర్ధారణ అయ్యిందంటే చాలు! జీవనశైలి, ఆహారపు అలవాట్లు మార్పులతోపాటు రోజూ వ్యాయామం చేస్తుంటారు. బీపీ, డయాబెటిస్, బరువు చూసుకునే డిజిటల్ పరికరాలు కూడా ఇంట్లోనే పెట్టుకుంటారు. వీటితో తరచూ కొలతలు చూసుకుంటారు. ఈ క్రమంలో కొన్ని సార్లు రీడింగ్?లో మార్పులు వస్తుంటాయి. దీంతో చాలామంది ఆందోళనకు గురవుతుంటారు. ఇలా చూసుకోవడం మంచిదైనా, అతి పనికిరాదంటున్నారు నిపుణులు. తరచూ కొలతలు చూసుకోవడం, ఒకట్రెండు పాయింట్లు అటూ ఇటూ అయితే ఆందోళన పడడం మంచిది కాదని చెబుతున్నారు. మరి, ఇంట్లోనే షుగర్ లెవల్స్, బీపీలను ఎలా చెక్ చేసుకోవాలనో ఇప్పుడు తెలుసుకుందాం! ఇంట్లోనే బీపీ చూసుకుంటున్నారా : బీపీ చెక్ చేసుకునే డిజిటల్ బీపీ మానిటర్ ఇప్పుడు ప్రతి ఇంట్లోనూ ఉంటోంది. అయితే, దాన్ని వాడడంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే, లెక్కల్లో తేడా రాకుండా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దుస్తులపై బీపీ కఫ్ కట్టడం వల్ల రక్తపోటు సిస్టాలిక్/డయస్టాలిక్ యూనిట్లలో తేడా వస్తుందని చెబుతున్నారు.బీపీ చూసుకునే ముందు కొన్ని నిమిషాలపాటు ప్రశాంతంగా ఉండాలని, చెకింగ్ సమయంలో మాట్లాడినా 10 యూనిట్ల వరకు తేడా వస్తుందని పేర్కొంటున్నారు. చేతిని గుండెకు సమాంతరంగా ఉంచుకోవాలని, కూర్చొనే భంగిమ సక్రమంగా లేకున్నా సరే, అంకెలు మారిపోతాయని హెచ్చరిస్తున్నారు. ఆహారం తీసుకున్న 30 నిమిషాలలోపు రక్తపోటు కొలవకూడదనిఅధ్యయనం పేర్కొంది. ఆల్కహాల్, ధూమపానం, కెఫిన్‌లకు దూరంగా ఉండాలని తెలిపింది. వ్యాయామం, డ్రైవింగ్, స్నానం చేసిన వెంటనే బీపీ చెక్ చేసుకుంటే ఎక్కువగా చూపుతుందంటున్నారు. కచ్చితమైన బీపీ రీడింగ్ తెలుసుకునేందుకు కనీసం నిమిషం తేడాతో మూడుసార్లు బీపీని కొలవాలని %ఝుతీఝుతీస ఎముశ్రీష్ట్ర ాబఎశ్రీఅంష్ట్రఅఅస్త్ర% పేర్కొంది. మూడు రీడింగ్‌ల సగటు లెక్కించాలని చెబుతోంది చెక్ చేసుకోవడానికి ముందు కనీసం 5 నిమిషాల పాటు విశ్రాంతి తీసుకోవాలంటున్నారు నిపుణులు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. నిద్ర సక్రమంగా లేకపోయినా బీపీ తేడా చూపుతుందని పేర్కొంటున్నారు. హెచ్?ఐవీకి చికిత్సలో ముందడుగు! – తాజా పరిశోధనలో కీలక విషయాలు షుగర్ చూసుకునే ముందు ఇలా : మధుమేహం రోగులు ఇంట్లో రీడింగ్ చెక్ చేసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలంటున్నారు నిపుణులు. చేతులపై పంచదార, నూనె వంటివి ఉంటే రీడింగ్‌లో తేడా వస్తుందని చెబుతున్నారు. టెస్ట్ స్ట్రిప్స్‌కు గడువు తేదీ ఉంటుందని, చాలాసార్లు పాత లేదా తేమతో కూడిన స్ట్రిప్స్ వల్ల తప్పుడు రీడింగ్‌కు కారణమవుతుందని సూచిస్తున్నారు. స్ట్రిప్స్‌ను ఎల్లప్పుడూ పొడి, చల్లని ప్రదేశంలో ఉంచాలని, అలాగే గడువు తేదీని తనిఖీ చేస్తూ ఉండాలని పేర్కొంటున్నారు. రక్త నమూనా తీసేందుకు ప్రతిసారీ ఒకే వేలు వినియోగించడం వల్ల అక్కడ చర్మంగట్టి పడి రక్తం తీయడం కష్టమవుతుందని తెలియజేస్తున్నారు. తరచూ మారుస్తూ ఉండాలని సలహా ఇస్తున్నారు. వేలిపై సూదిని గుచ్చినప్పుడు రక్తం బయటకు రాకపోతే, వేలిని గట్టిగా నొక్కుతుంటారు. దీనివల్ల కణజాల ద్రవం రక్తంలో కలిసిపోయి రీడింగ్‌లో మార్పు కన్పిస్తుందని వివరిస్తున్నారు. అందుకే మృదువుగా గుచ్చాలని, వేలిని కిందికి వంచడం వల్ల రక్తం సులువుగా బయటకు వస్తుందని పేర్కొంటున్నారు. ఖాళీ కడుపుతో, భోజనం చేసిన 2 గంటల తర్వాత నిద్రపోయే ముందు రక్తంలో గ్లూకోజ్ తనిఖీ చేసేందుకు సరైన సమయమంటున్నారు. ఎప్పుడు పడితే అప్పుడు చెక్ చేయడం వల్ల రీడింగ్‌లో తేడా వస్తుందని తెలియజేస్తున్నారు.బీపీ, గ్లూకోమీటర్, బరువు తూచే యంత్రాల్లో బ్యాటరీని చెక్ చేస్తూ ఉండాలని సూచిస్తున్నారు. యంత్రానికి విద్యుత్తు సరఫరా తగ్గితే, అంకెల్లో కూడా తేడా కన్పిస్తుందని తెలియజేస్తున్నారు. ఇంట్లో వాడే డిజిటల్ పరికరాల్లో 3-5% వరకు లెక్కలు అటు ఇటు మారుతూ ఉంటుంది. బీపీ చెక్ చేసుకునే ముందు రకరకాల పరిస్థితుల బట్టి అంకెల్లో తేడా వస్తుంది. ముందు రోజు సక్రమంగా నిద్ర లేకపోయినా, ఎక్కడ నుంచో వచ్చి వెంటనే బీపీ చెక్ చేసినా రీడింగ్ ఎక్కువగా చూపుతుంది. అంతమాత్రనా బీపీ ఉందని కాదు. మందులను వాడేయకూడదు. డయాబెటిస్ లేని వారు చెక్ చేసుకుంటే కొన్నిసార్లు ఫాస్టింగ్‌లో 100 %ఎ్ర/సూ% దాటి ఉంటే ఆందోళన పడుతుంటారు. ఒక్కసారి అంకెలు చూసి డయాబెటిస్ వచ్చేసిందని నిర్ధారణకు రాకూడదు. డాక్టర్లు సూచనలతో పలుసార్లు చెక్ చేసుకున్న తర్వాతే షుగర్, బీపీ ఉందా? లేదా? అని నిర్ధారణకు రావాలి. ఇప్పటికే బీపీ, షుగర్ ఉన్నవారు చెక్ చేసుకునే ముందు పలు జాగ్రత్తలు తీసుకోవాలి. బీపీ ఎల్లప్పుడూ 120/80, షుగర్ ఫాస్టింగ్‌లో 70-120 %ఎ్ర/సూ%, భోజనం తర్వాత 2 గంటలకు 180 వరకు ఉండేలా చూసుకోవడం మంచిది-డాక్టర్ శ్రీభూషణ్‌రాజు, ప్రొఫెసర్, నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గుర్తుపెట్టుకోండి : ఇంట్లో పెద్దవాళ్లకు బీపీ, షుగర్ ఇతర అనారోగ్య సమస్యలు ఉంటే, వారి పిల్లలు 30 ఏళ్ల వయసు నుంచే అప్రమత్తం కావాలంటున్నారు నిపుణులు. కనీసం 6 నెలలకు ఒకసారైనా పరీక్షలు చేయించుకోవడం మేలని సూచిస్తున్నారు. వారసత్వంగా సమస్యలు లేకున్నా, అధిక బరువు ఉన్నవాళ్లు, పొగ, మద్యపానం అలవాట్లున్నవారు, ఒకేచోట కూర్చొని పనిచేసేవాళ్లు, జంక్‌ఫుడ్ తీసుకునే వారు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో డిజిటల్ పరికరాలతో పరీక్షలు చేసుకుంటున్నప్పుడు పదేపదే బీపీ 140/90 స్థాయి చూపిస్తున్నా, షుగర్ లెవెల్స్ 200 దాటుతున్నా వెంటనే అప్రమత్తం కావాలని పేర్కొంటున్నారు. తదుపరి పరీక్షల కోసం డాక్టర్లును సంప్రదించాలని చెబుతున్నారు. డిజిటల్ కొలతల్లో తేడా మామూలే కదా అని విడిచి పెడితే అవి తీవ్రమైన అనారోగ్య సమస్యకు దారితీస్తాయని హెచ్చరిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.


# కర్రీ పార్శిల్ తెచ్చుకుంటున్నారా? - అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోవాల్సిందే!

- ప్లాస్టిక్ బాక్సుల్లో ఆహారం తినేవారికీ నిపుణుల హెచ్చరిక - అప్రమత్తం కాకపోతే క్యాన్సర్ ముప్పు తప్పదట



పొగలు కక్కుతున్న టీ, కాఫీలను ప్లాస్టిక్ కవర్లలో పార్సిల్ చేస్తున్నారు. సలసల మరిగే సాంబారు, రసం ప్లాస్టిక్ పాత్రలో నిల్వ ఉంచుతున్నారు. కర్రీ పాయింట్లలో వేడివేడి కూరలు, అన్నం లాంటివి కవర్లలో కట్టేసి అమ్మేస్తున్నారు. ఆర్డర్ చేయగానే వేడి వేడిగా బిర్యానీలు, ఇతర ఆహార పదార్థాలు ప్లాస్టిక్ డబ్బాల్లో ఇంటికి డెలివరీ చేస్తున్నారు. ఇలా ఎటు చూసినా, మైక్రోప్లాస్టిక్ కోరల్లో మనల్ని బందీ చేస్తున్నారు. వద్దని ఎంత చెబుతున్నా, ప్లాస్టిక్ వినియోగం అంతకంతకూ పెరుగుతుందే గానీ తగ్గడం లేదు. ప్లాస్టిక్ పాత్రల్లో నిల్వచేసిన వేడి ఆహారం తినడం ప్రాణాంతకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కానీ, ఈ విషయాన్ని చాలా మంది లెక్కచేయడం లేదు. రోజురోజుకూ పెరిగిపోతున్నా ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించలేక కీలక వ్యవస్థలూ చేతులెత్తేస్తున్నాయి. ప్లాస్టిక్ వినియోగం ఇలానే కొనసాగితే భవిష్యత్‌లో ప్రజారోగ్యం మరింత ప్రమాదంలో పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ప్లాస్టిక్? పాత్రల్లో తింటే ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం! అధ్యయనాలు, హెచ్చరికలు ప్లాస్టిక్ పాత్రల్లోని వేడి ఆహారం తినడంతో శరీరంపై దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావం పడుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. వేడి ఆహారం ప్లాస్టిక్ డబ్బాల్లో, కవర్లలో వెయ్యడం వల్ల ఆ రసాయనాలు ఆహారంలో కలిసి క్యాన్సర్, ఇతర అనారోగ్య సమస్యలు ఎదువుతాయని ఐసీఎంఆర్ అధ్యయనం పేర్కొంది. ప్లాస్టిక్ పాత్రల్లోని రసాయనాలు వేడికి కరిగి ఆహారంలో కలుస్తాయని, ఈ ఆహారం తింటే నాడీ వ్యవస్థ, మూత్రపిండాలు, కాలేయం మీద ప్రతికూల ప్రభావం చూపుతుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్- అమెరికా) అధ్యయనం చెబుతుంది. ప్లాస్టిక్ పాత్రల్లో తింటే? : వేడిగా ఉన్న ఆహారం ప్లాస్టిక్ కవర్లు, పాత్రల్లో ప్యాక్ చేయడం, నిల్వ ఉంచడం, ఆ ఆహారం తినడం ఆరోగ్యానికి హానికరమంటున్నారు నిపుణులు. ప్లాస్టిక్?లో అత్యంత హానికరమైన బీపీఏ (బిస్పినాల్-ఎ) రసాయనం ఉంటుందని చెబుతున్నారు. అంతేకాకుండా, ప్లాస్టిక్‌ను మృదువుగా మార్చడానికి థాలేట్స్ అనే రసాయనం వాడుతారని పేర్కొంటున్నారు. కొన్ని ప్లాస్టిక్ కవర్ల తయారీలో పాలీవినైల్ క్లోరైడ్ (పీవీసీ) వినియోగిస్తారని తెలియజేస్తున్నారు. ఈ హానికారక రసాయనాలు శరీరంలో కలిస్తే ఈస్ట్రోజెన్ వంటి హార్మోన్ల పనితీరు, పునరుత్పత్తి వ్యవస్థ, మెదడు ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిల్లలు, గర్భిణీలపై ప్రభావం అధికంగా ఉంటుందని వివరిస్తున్నారు. హార్మోన్ల అసమతుల్యత వల్ల డయాబెటిస్, ఒబెసిటీ వంటి సమస్యలూ తలెత్తుతాయంటున్నారు. మగ వారిలో వీర్యకణాల ఉత్పత్తి తగ్గడం, మహిళల్లో గర్భధారణ సమస్యలు ఎదురవుతాయని చెబుతున్నారు. ప్లాస్టిక్ కణాలు శరీరంలోని రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరుని దెబ్బతీస్తాయని వివరిస్తున్నారు. అంతేకాకుండా, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పేర్కొంటున్నారు. పొట్టలోని సున్నితమైన పొరను దెబ్బతీయడంతో జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయని వెల్లడిస్తున్నారు. ఊపిరితిత్తులు, జీర్ణ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు. రోగనిరోధక వ్యవస్థ, కాలేయం పనితీరును దెబ్బతీస్తుందని తెలియజేస్తున్నారు. ప్లాస్లిక్‌లోని రసాయనాలు శరీరంలో ఎక్కువ కాలం పేరుకుపోతే కాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని పేర్కొంటున్నారు. ప్లాస్టిక్ డబ్బాల్లో పార్సిళ్లలో వస్తున్న ఆహారాన్ని మైక్రో ఒవెన్‌లో మళ్లీ వేడిచేసి తింటున్నారు. ప్లాస్టిక్‌లోని బీఏపీ, థాలేట్స్ రసాయనాలు ఆహారంలో కరిగి క్యాన్సర్‌కు కారణమవుతాయి. పిల్లలకు వాడే పాల సీసాలు కూడా హానికారకాలు లేవని గుర్తింపు పొందినవే వాడాలి. లేదంటే వేడి పాలలో హానికారక రసాయనాలు కలిసి బ్లడ్ క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉంది. పీవీసీ పైపుల్లో వచ్చే నీరు తాగడం వల్ల కాలేయ సమస్యలు, క్యాన్సర్ వచ్చే ఛాన్స్ ఉంది. ఇప్పుడు మైక్రోప్లాస్టిక్ పెను ముప్పుగా మారింది. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయి -డాక్టర్ సింధు కిలారు, డీఎం మెడికల్ ఆంకాలజిస్ట్, విజయవాడ ప్రత్యామ్నాయ పాత్రలు మేలు : హోటళ్ల నుంచి వేడి ఆహారం తెచ్చుకోవాలంటే ఇంట్లో నుంచి స్టీలు టిఫిన్ బాక్సులు, క్యారేజీలు తీసుకెళ్లడం మంచిది. అలాగే, ఇంట్లో ఆహారం భద్రపరుచుకోవడానికి, తినడానికి స్టీలు, గాజు, ఇత్తడి, పింగాణీ, హానిచేయని పేపర్ ఆధారిత పాత్రలు వాడడం ఉత్తమం. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బరువు తగ్గాలనుకుంటున్నారా..? అయితే ఈ ఫుడ్స్‌కి దూరం ఉండాల్సిందే..!



సాధారణంగా అధిక బరువు ఉన్నవాళ్ళు వెయిట్ లాస్ అవ్వడం కోసం కుస్తీలు పడుతుంటారు. దాని కోసం జిమ్‌లో గంటల తరబడి గడపడం లేదా డైట్‌లో క్యాలరీలు లెక్కపెట్టడం లాంటివి చేస్తుంటారు. అయితే దీని వల్ల మీరు వెయిట్ లాస్ అయిపోరు. మీ రోజువారీ ప్లేట్‌లో దాక్కున్న 'హిడెన్ క్యాలరీ బాంబులను' గుర్తించడం వల్ల అధిక బరువు తగ్గుతారు. బేసిక్‌గా చాలామంది కష్టపడి వ్యాయామం చేస్తుంటారు.. కానీ ఈ ఒక్క చిన్న తప్పు వల్ల నెలల తరబడి వ్యాయామం చేసినా ఫలితం కనిపించదు. కాబట్టి ఇప్పుడు చెప్పే ఫుడ్స్‌ని అవైడ్ చేసి రోజూ వారీగా వ్యాయామాలు చేస్తే మంచి రిజల్ట్ కనిపిస్తుంది. మరి అవైడ్ చేయాల్సిన ఫుడ్ ఏంటో ఇప్పుడు మనం చూద్దాం.. ఫ్రైడ్ చికెన్ ఇతర డీప్ ఫ్రైడ్ నాన్-వెజ్ స్నాక్స్.. ఫ్రైడ్ చికెన్ ఇతర డీప్ ఫ్రైడ్ నాన్-వెజ్ స్నాక్స్‌లో ఆయిల్ ఉంటుంది. అలాగే ఇందులో ఎక్కువగా రీ-యూజ్డ్ ఆయిల్ వాడతారు. దీనివల్ల ట్రాన్స్ ఫ్యాట్ డబుల్ అవుతుంది. దీని కారణంగా మీరు మరింత బరువు పెరుగుతారు. కాబట్టి ఈ ఫుడ్‌కి దూరంగా ఉండాలి. సోడా, కోల్డ్ డ్రింక్స్, ప్యాక్డ్ ఫ్రూట్ జ్యూస్‌లు.. సాధారణంగా ఒక 300 మి.లీ బాటిల్‌లో 140-180 ఎంప్టీ క్యాలరీస్ (అంటే పోషకాలు జీరో) ఉంటుంది. రోజూ ఒకటి తాగితే నెలకి 4,000-5,000 అదనపు క్యాలరీస్ యాడ్ అవుతాయి. దీని వల్ల దాదాపు అర కిలో నుంచి 1 కిలో కొవ్వు పెరుగుతుంది. కాబట్టి ఈ ఫుడ్‌కి కూడా దూరంగా ఉండాలి. ఐస్‌క్రీమ్.. ఐస్ క్రీమ్స్‌లో అధిక క్యాలరీస్ ఉంటాయి. దీని వల్ల ఇన్సులిన్ స్పైక్ అయి కొవ్వు నిల్వ ఇంకా ఎక్కువ అవుతుంది. కేకులు, పేస్ట్రీస్, మిఠాయిలు.. వీటిల్లో కూడా క్యాలరీస్, రిఫైండ్ షుగర్, క్రీమ్, బట్టర్ ఉంటుంది. కాబట్టి పండుగలు, పుట్టినరోజుల్లో తప్ప మిగతా రోజుల్లో వీటిని పూర్తిగా మానేయడమే బెటర్. ఫ్రెంచ్ ఫ్రైస్ పొటాటో చిప్స్.. డీప్ ఫ్రై చేసిన ఫ్రెంచ్ ఫ్రైస్ అండ్ పొటాటో చిప్స్ తీనడం వల్ల ట్రాన్స్ ఫ్యాట్, సాచురేటెడ్ ఫ్యాట్ ఎక్కువ వస్తుంది. ఒక్కసారి తింటే రెండు రోజుల వ్యాయామం వేస్ట్ అవుతుంది. నట్స్ (ఎక్కువ మొత్తంలో).. బాదం, జీడిపప్పు, పిస్తా చాలా హెల్తీ అయినా క్యాలరీ డెన్స్. వీటిని కూడా పరిమితికి మించి తింటే కొవ్వు పెరిగే ఛాన్స్ ఉంటుంది. ప్రాసెస్డ్ చీజ్ చీజ్-లోడెడ్ ఫుడ్స్ (పిజ్జా, బర్గర్, పాస్తా) ఫుడ్‌లో సాచురేటెడ్ ఫ్యాట్ ఉంటుంది. ఉదాహరణకు ఒక మీడియం పిజ్జాలో 4-5 స్లైసెస్ చీజ్ ఉంటే 500-600 క్యాలరీస్ ఒక్క చీజ్ నుంచే వస్తాయి. కాబట్టి ఈ ఆహార పదార్థాలను కూడా అవైడ్ చేయడం బెటర్. ఫైనల్‌గా నేను పైన చెప్పిన ఈ ఆహారాలను ఒక వారం నుంచి పది రోజులు కట్ చేసి చూడండి.. మీ బరువు తగ్గే గ్రాఫ్ కచ్చితంగా మారిపోతుంది. చిన్న మార్పులే.. పెద్ద ఫలితాలనిస్తాయి అనే విషయాన్ని మర్చిపోకండి.

